నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
మహబూబ్‌నగర్
1
శుక్రవారం | మే 24, 2024 | www.navatelangana.com

స్ట్రాంగ్ రూములను తనిఖీ



నవ తెలంగాణ -మహబూబ్ నగర్
పాలమూరు యూనివర్సిటీ లో ఈవీఎంలు భద్ర పరచిన స్ట్రాంగ్ రూములను జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ తనిఖీ చేశారు. గురువారం పరిశీలించిన అనంతరం అక్కడి పోలీస్ సిబ్బందికి పలు సూచనలు చేశారు.
భద్రతా ఏర్పాట్లు ఎప్పటి కప్పుడు 24/7 మూడంచెల భద్రతా నిఘా పెట్టాలని, సిసి కెమెరా అబ్జర్వేషన్ సక్రమంగా వుండేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేష్ కుమార్, రమణా రెడ్డి వున్నారు.

శిక్షణ తరగతులలో జడ్చర్ల మున్సిపల్ కార్మికులు హాజరు



నవతెలంగాణ- జడ్చర్ల
సీఐటీయూ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికు లకు శిక్షణ తరగతులు. హైదరా బాద్ సుందరయ విజ్ఞాన్ భవన్ లో తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో జరగబోయే శిక్షణ తరగతులకు మహబూబ్ నగర్ జిల్లా అధ్యక్షులు ఆకుల వెంకటేష్ ఆధ్వర్యంలో జడ్చర్ల పట్టణ కమిటీ ఉపాధ్యక్షులు, కోశాధికారి, ఆర్గనైజింగ్ సెక్రటరీ కేశవులు, విజయ్, కృష్ణ,అరుణ్ కుమార్, విద్యాసాగర్, అలివేలు దేవమ్మ ,అంజమ్మ, యాదమ్మ, శ్యామల, పురుషులు , మహిళా కార్మికులు, రావడం జరిగింది. శిక్షణ తరగతులలో ఆకుల వెంకటేష్ ఉన్నారు.

క్రీడాకారులకు అభినందనలు



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
మహబూబ్ నగర్ పట్టణం నుంచి టి20 క్రికెట్ లీగల్ జట్టుకు ఎంపికైన క్రీడాకారులను మున్సిపల్ చైర్మన్ ఆనంద్ కుమార్ గౌడ్ అభినందించారు. శుక్రవారం మహబూబ్ నగర్ పట్టణంలోని దొడ్డలోని పల్లి దగ్గర జరుగుతున్న క్రికెట్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ టీ20 క్రికెట్ లీగ్ ప్రారంభం కావడం ఈ లీగ్ లో మహబూబ్ నగర్ నుండి జట్టు ఎంపిక కావడం ఎంతో గర్వంగా ఉందని తెలిపారు.ఆటల్లో ప్రతిభ కనబరిచి అంతర్జాతీయ క్రికెట్ పోటీల్లో స్థానం సంపాదించాలని సూచించారు. మన జిల్లా పేరు ప్రఖ్యాతలు రాష్ట్రస్థాయిలో నిలిచేలా ఆటలు ఆడాలని తెలిపారు. కష్టాన్ని నమ్ముకుని జీవించే ఈ పాలమూరు బిడ్డలు రాష్ట్ర స్థాయిలో ఆడదానికి వెళుతున్న క్రీడాకారులందరికీ విజయం సాధించాలని వారు కోరారు.కార్యక్రమంలో రాజశేఖర్, ఉపాధ్యక్షులు సురేష్ కుమార్,కృష్ణమూర్తిగోపాలకృష్ణ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గౌతమ బుద్ధ జయంతి

- అన్నదాన పంచశీల జెండా ఆవిష్కరణ



నవ తెలంగాణ- మహబూబ్ నగర్
భగవాన్ గౌతమ్ బుద్ధ రెండు 2568వ జయంతిని బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. గురువారం స్థానిక స్టేషన్ రోడ్డు బౌద్ధాలయం బుద్ధ భవన్ లో జరిగిన కార్యక్రమంలో పంచాయతీల జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు డాక్టర్ నాగయ్య ప్రవీణ్ కుమార్ లు మాట్లాడుతూ ప్రకృతి ధర్మంతో , శాస్త్రీయ దృక్పథంతో సమాంతరంగా ప్రయాణిస్తూ భారత దేశంలో కొన్నివేల సంవత్సరాలు బౌద్ధం కొనసాగిందని చరిత్రలో బౌద్ధాన్ని ఎల్లలు దాటించి శాస్త్రీయ దృక్పథాన్ని కోల్పోయామని తిరిగి భారత దేశంలో బౌద్ధాన్ని విస్తరించి దేశ అభ్యున్నతికి శాస్త్రీయ సైన్స్ దృక్పథాన్ని అభివృద్ధి చెందిన దేశాలతో పాటుగా దేశాన్ని అభ్యున్నత స్థానంలో ఉంచడానికి పాటుపడాలని యుద్ధకాంక్షతో రగులుతున్న సమాజంలో కులమతల వైశ్యామ్యాలతో కొట్టుమిట్టాడుతున్న సమాజంలో ఐక్యత నిలకొల్పి శాంతి సమానత్వం సమ సమాజ నవ సమాజ నిర్మాణాం నెలకొల్పడానికి బౌద్ధమే శరన్యం అని ఈ సందర్భంగా వక్తలు పిలుపునిచ్చారు ఇట్టి కార్యక్రమంలో అధ్యక్షులు డాక్టర్ నాగయ్య ప్రధాన కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ఉపాధ్యక్షులు రాములమ్మ కార్యనిర్వాహ కార్యదర్శిలు గోపాలకృష్ణ, వెంకట రాములు గురువరాజు, ఆది లక్ష్మయ్య, బాలపీర్, మెతుశల, బుర్ర సురేష్ ,దినేష్, పశువుల రాజు, కామారం వెంకటేష్, యాంకి రమేష్ శ్రీకాంత్, వడ్ల రఘు తదితర సభ్యులు బౌద్ధ అభిమానులు కుటుంబ సభ్యులతో సహా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

పెద్ద చెరువు అలుగును అధికారుల పరిశీలన



నవతెలంగాణ- బాలానగర్
బాలానగర్ మండల కేంద్రంలో పెద్ద చెరువు అలుగు పాటు కాలువను కొందరు వ్యక్తులు మూసివేయడంతో జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి ఇటీవల చెరువు కట్ట పైన మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. చెరువు పాటు కాల్వల మూసివేసిన వారిపై చర్య తీసుకుంటూ కాలువ ఎలా ఉండాలని అలాగనే ఉండాలని రాష్ట్రస్థాయి అధికారులకు జిల్లా స్థాయి అధికారులకు ఫిర్యాదు చేయడంతో గురువారం జిల్లా అధికారులు మ్యాప్ తో సంఘటన స్థలానికి వచ్చి సర్వే నిర్వహించారు. మట్టిని తొలగిస్తే తప్ప కాలువ విలువ ఎంతనో తెలువదని అధికారులు పరిశీలించారు. ఈ పూర్తి సమాచారాన్ని జిల్లా అధికారులకు పంపిస్తున్నట్లు జిల్లా మైనింగ్ అధికారులు తెలిపారు. కాల్వ మూసివేసిన వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని విచారణలో పేర్కొన్నారు.

'అడ్డ కూలీలకు ఆశ్రయం కల్పించాలి'

నవతెలంగాణ- జడ్చర్ల
అడ్డ కూలీలకు ఆశ్రయం కల్పించాలని బీసీ సేన మండల అధ్యక్షులు బి నిరంజన్ తెలిపారు. జడ్చర్ల మున్సిపాలిటీ నేతాజీ చౌరస్తాలో నిత్యం పని కోసం చాలామంది వివిధ గ్రామాల నుండి నేతాజీ చౌరస్తాకు గుంపులుగా వచ్చి చేరుకుంటున్నారు. దీనితో ప్రయాణికులకు ఇబ్బంది కలుగుతుంది. అలాగే పని నిమిత్తం పట్టణానికి వచ్చే కూలీలకు ఆశ్రయం లేక రోడ్లపైనే వేచి ఉండాల్సి వస్తుంది. కాబట్టి అడ్డా కూలీలకు స్థలం కేటాయించి త్రాగునీరు, మరుగుదొడ్లు ఏర్పాటు చేయగలరని జడ్చర్ల తహసిల్దార్‌కి వినతి పత్రం ఇచ్చారు. కార్యక్రమంలో బీసీ సేన మండల అధ్యక్షులు బి నిరంజన్ ,జనరల్ సెక్రటరీ గొడుగు నరసింహులు, రాము, రామకృష్ణ, శివకుమార్, వెంకటేష్, నాగరాజు పాల్గొన్నారు.



ప్రశ్నార్థకంగా కల్వకుర్తి ఎత్తిపోతల

కేఎల్ఐ నిర్వహణ గాలికి

- జొన్నల బొగడ, గుడిపల్లి నుంచి పూర్తి కాని ఉపకాల్వలు
- తెలంగాణ వచ్చిన తర్వాత ఉపకాల్వలకు నిధులు కరువు
- చివరి ఆయకట్టుకు సాగునీరు అందని వైనం
- నేటికీ పూర్తి కాని రిజర్వాయర్లు, స్ట్రక్చర్ల నిర్మాణాలు



నవతెలంగాణ - మహబూబ్‌నగర్ ప్రాంతీయప్రతినిధి
కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు పరిధిలో ఎల్లూరు, జొన్నల బొగడ,గుడిపల్లి రిజర్వాయర్లను నిర్మించారు. ఒక్కో రిజర్వా యరకు రూ. 50కోట్లకు పైగా వెచ్చించి పూర్తి చేశారు. రూ. 2900 కోట్లతో మొదలు పెట్టిన ఈ ప్రాజెక్టు కాంగ్రెస్ అధికారంలో ఉన్న సమయంలోనే 85శాతం పనులు పూర్తి చేశారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత చివరి ఆయకట్టుకు సాగునీరు అందుతుందని జిల్లా రైతాంగం ఆశించారు. ప్రధానంగా అచ్చంపేట నియోజకవర్గ పరిధిలోని బల్మూరు, లింగాల ప్రాంతాలకు సాగు నీరు అందడం లేదు.ఈ ప్రాంతంలో ప్రధాన కాల్వలు, ఉపకాల్వలు రెండూ ఏర్పాటు చేయ లేదు.ఎజెన్సీప్రాంతమైన ఆమ్రబాద్, పదర వంకేశ్వరం వంటి ప్రాంతాలకు ఉమామహేశ్వర లిఫ్టు ఏర్పాటు చేస్తామని హామీనిచ్చారు.ఇప్పటి వరకు ఒక అడుగయినా.. ముందుకు పడటం లేదు. ఎన్నికలకు ముందు హడావుడిగా శంకుస్థాపన చేయడానికి ఏర్పాట్లు చేశారు.అయితే..ఎన్నికల కోడ్ కారణంగా భూమిపూజ పనులు నిలిపేశారు.ఇక కల్వకుర్తి ప్రాంతమైన తలకొండపల్లి, మాడ్గుల, ముద్వీన్, ఆమన్‌గల్, కడ్తాల్ వంటి మండలాలకు ఉపకాల్వలు లేక సాగు నీరు అందడం లేదు. 10 ఏళ్లుగా ఇక్కడ ఉపకాల్వల నిర్మాణాలకు నయా పైసా ఖర్చు చేయక పోవడం వల్ల పంటలు సాగు నీరు లేకుండా పోయింది.
అంతేకాదు వరదల సమయంలో నీటిని నిల్వ చేసుకోవడానికి సరైనా రిజార్వయర్లు లేకపోవడంతో చిన్న చెరువు లను కొత్తగా నిర్మాణం చేయాలని అధికారులు ప్రతిపాదన పంపారు.ఎక్కడ నిర్మాణాలు చేపట్టాలో అధికారులు గుర్తించారు. నిధులు విడుదల చేయకపోవడంతో నిర్మాణాలు ఆగిపోయాయి. ప్రధాన కాల్వల్లో జమ్ము , జిల్లెడు, తుంగచెట్లు మొలచాయి.నీళ్ల వదలితే...చెట్ల వల్ల నీళ్లు ముందుకు సాగక కాల్వలు తెగి పంట పొలాలునిండుతున్నాయి. కాల్వల నిర్వహణ అస్థవ్యవస్థంగా ఉండటంతో చివరి ఆయకట్టుకు సాగునీరు అందడం లేదు. ముఖ్యంగా కల్వకుర్తి ఎత్తిపోతల పరిధిలో 60 స్ట్రక్చర్లు ఏర్పాటు చేయాల్సింది. ఈదిశగా గత ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకోలేదు. ముఖ్యంగా తూముల నుంచి లీకేజీలను అరికట్టడంలో పాలకులు పూర్తిగా విఫలమౌతున్నారు. తెలంగాణ రాష్ట్రంలో మొదటి సారి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ అయినా...కల్వకుర్తి ఎత్తిపోతల విషయంలో దృష్టి సారించాలని రైతు సంఘం నాయకులు కోరారు.

చివరి ఆయకట్టుకు సాగునీరు ఇవ్వాలి

చివరి ఆయకట్టుకు సాగు నీరు ఇవ్వడంలో ప్రభుత్వం వివక్ష చూపుతోంది. ముఖ్యంగా ఎజెన్సీ ప్రాంతానికి నీరు ఇవ్వడం కోసం తలపెట్టిన ఉమామహేశ్వర లిఫ్టును కాగితాలకే పరిమితం చేశారు. ఇప్పటికైనా ఉపకాల్వలు,లిఫ్టులు పూర్తి చేసి సాగు నీరు ఇచ్చేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలి.
శంకర్‌నాయక్, గిరిజన సంఘం జిల్లా నాయకులు

ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో 3.50 లక్షల ఎకరాలకు సాగునీరు అందించే కల్వకుర్తి ఎత్తిపోతల ప్రాజెక్టు ప్రశ్నార్థకంగా మారింది.ఉపకాల్వలు తవ్వలేదు.స్ట్రక్చర్ల నిర్మాణాలు మొదలే పెట్టలేదు. అంతే కాదు అనేక చోట్ల తూములకు సరైన తలుపులు బిగించక పోవడంతో నీరు వృదాగా పోతున్నది. కాల్వల్లో జమ్ము, తుంగ, జిల్లెడు వంటి చెట్ల వల్ల నీరు పారడం లేదు. ముఖ్యంగా పూర్తి స్థాయిలో కాల్వలు లేకపోవడం వల్ల చివరి ఆయ కట్టుకు సాగునీరు అందడం లేదు. బల్మూరు,లింగాల,పదర వంకేశ్వరంతో పాటు కల్వకుర్తి, ఆమన్‌గల్ మాడ్గుల వంటి ప్రాంతాలకు సాగు నీరు అందడం లేదు.ఈ ఖరీఫ్‌కైనా... చివరి ఆయకట్టుకు సాగు నీరు అందివ్వాలని రైతు సంఘం నాయకులు కోరుతున్నారు.

సాగునీటి కాల్వలు పూర్తి చేశాం

తిమ్మాజీపేట,తాడూరు మండలాల పరిధిలో స్ట్రక్చర్లు, ఉపకాల్వల నిర్మాణం పూర్తి చేశాం. నీటిని నిల్వ చేసే అవకాశాలు ఇక్కడ లేవు.కాల్వల ద్వారా నీరు వస్తే..సాగుకు ఉపయోగ కరంగా ఉంటుంది. ఇక్కడ ఎటువంటి సమస్యలు లేవు.
మురళీ, ఈఈ, ఇరిగేషన్ నాగకర్నూల్ జిల్లా

పకడ్బందీగా ఇంటర్ పరీక్షల పర్యవేక్షణ : డీఐఈఓ



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్
ఈనెల 24 నుంచి జూన్ 1 వ తేదీ వరకు నిర్వహించనున్న ఇంటర్మీడియట్ పరీక్షల పర్యవేక్షణ బోర్డు నిబంధనల మేరకు పకడ్బందీగా ఉండాలని జిల్లా మాధ్యమిక విద్యాధికారి డా. శ్రీధర్ సుమన్ ఆదేశించారు. గురువారం మహబూబ్ నగర్ ఇంటర్ విద్య కార్యాలయంలో స్క్వాడ్ బృందాలకు, కస్టోడియన్లకు పరీక్షల నిర్వహణపై ముందస్తు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఇంటర్మీడియట్ పరీక్షల కన్వీనర్ గా అన్ని అంశాల గురించి చర్చించారు. జిల్లాలో 21 పరీక్ష కేంద్రాలలో మొదటి సంవత్సరం 6585 మంది, రెండవ సంవత్సరం 3719 మంది విద్యార్థినీ, విద్యార్థులు మొత్తం 10,304 మంది పరీక్షలకు హాజరవుతున్నట్లు వెల్లడించారు. పరీక్షలు ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు మరియు మధ్యాహ్నం 2 గంటల నుండి 5:30 గంటల నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్షా నిర్వాహకులు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతి అంశాన్ని కూలంకశంగా పరిశీలించాలని అన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు మంచి నీరు, ఫ్యాన్లు, లైటింగ్ తదితర సౌకర్యాలు ఏర్పర్చడాన్ని పరిశీలించాలని అన్నరు. గ్రామాల నుంచి విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేసుకోవడానికి వీలుగా ఆర్టీసీ అధికారులు ప్రత్యేక బస్సులను ఉదయం 7:00 గం.లకు అందుబాటులో ఉంచాలని అన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్‌అమలు చేయాలని, పరీక్ష కేంద్రానికి సమీపంలోని జెరాక్స్ కేంద్రాలను మూసి ఉంచేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రతి పరీక్షా కేంద్రంలో వైద్య సిబ్బందిని నియమించి ఫస్ట్ ఎయిడ్ సెంటర్ ఏర్పాటు చేసి అవసరమైన మందులు, ఓఆర్ఎస్. ప్యాకెట్లు, హెల్త్ కిట్లను అందుబాటులో ఉంచాలని తెలిపారు. గత అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లకు తావివ్వకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు జరిగేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో డీఈసీ సభ్యులు ఉమా మహేశ్వర్, రవీందర్, స్క్వాడ్ బృందాలు, కార్యాలయ సిబ్బంది సందీప్, సాధిక్, అలీ తదితరులు పాల్గొన్నారు.

'వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను రక్షించాలి '



నవతెలంగాణ- జడ్చర్ల
వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను రక్షించాలి. జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని వెంకటేశ్వర స్వామి దేవాలయ భూములను పరిరక్షించాలని హద్దులు నిర్వహించి అక్రమ నిర్మాణాలను, అక్రమ రిజిస్ట్రేషన్ లను ఆపాలని జడ్చర్ల తహసిల్దార్ కు వినతి పత్రం సమర్పించారు. కార్యక్ర మంలో అనిల్ కుమార్, బాగి కృష్ణయ్య ఉన్నారు.

దళిత రాధికను ఆదుకోండి : కేవీపీఎస్



నవ తెలంగాణ- మహబూబ్‌నగర్
అడ్డాకుల మండల కేంద్రంలో భర్త వేధింపులు తాళలేక ఆత్మహత్య చేసుకున్న దళిత రాధిక కేసులో చంద్రమ్మ, కృష్ణ యు పేరు చేర్చాలని, ఆ కుటుంబానికి ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి ఎం కురుమయ్య విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టర్ కార్యాలయం ముందు కేవీపీఎస్ ఆధ్వర్యంలో నిరసన తెలియజేసి, జిల్లా కలెక్టర్ కు వినతి పత్రం ఇచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అడ్డాకుల మండల కేంద్రానికి చెందిన దళిత రాధికను, అదే మండలంలోని తిమ్మాయిపల్లి గ్రామానికి చెందిన ముష్టిగొల్ల రాకేష్ రెండు సంవత్సరాలుగా ప్రేమించి పెళ్లి చేసుకోవడానికి నిరాకరిస్తే, అమ్మాయి తల్లిదండ్రులు అబ్బాయి తో మాట్లాడి పెళ్లికి ఒప్పించి యాదగిరిగుట్టలో మార్చ్ 24 వివాహం చేశారని తెలిపారు.ఈ పెళ్లికి అబ్బాయి తల్లిదండ్రులను ఒప్పుకోలేదు. వివాహం చేసుకున్నాక వారం రోజులు హైదరాబాదులో ఉండి తిరిగి అమ్మాయిని తోలుకొని అడ్డాకుల తోలిచ్చి అబ్బాయి వారి ఇంటికి వెళ్లి తిరిగి రాలేదన్నారు. అమ్మాయి ఎన్నిసార్లు ఫోన్ చేసినా, మా తల్లిదండ్రులు ఒప్పుకోవడం లేదన్నారు. ఆస్తి, కట్నం కింద డబ్బులు తీసుకొని రావాలని, అమ్మాయిని వేధింపులకు గురి చేసినట్లు వారు వెల్లడించారు. భర్త రాకేష్, అత్త,మామ, వేధింపులు తల లేక మే18 న ఆత్మహత్య చేస్తుందని తెలిపారు. కావున ఆత్మహత్య కారకులైన అత్త చంద్రమ్మ, మామ కృష్ణ లపై కూడా కేసు నమోదు చేయాలని వారు కోరారు. నిందితుడిపై ఎస్సీ ఎస్టీ 3(2)V కేసు నమోదు అయినందున చట్టపకారం ఆ కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని వారు కోరారు.కలెక్టర్ కు వినతిపత్రం ఇచ్చిన వారిలో కేవీపీపీఎస్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాణిక్యం రాజు, అమ్మాయి తల్లి సుక్కమ్మ, గ్రామ పెద్దలు సులేమాన్, కేవీపీపీఎస్ మండల అధ్యక్షులు, కార్యదర్శి, ప్రసాద్, బాల్రాజ్, కాశీ తదితరులు పాల్గొన్నారు

విధులు నిర్వహించిన ఉపాధ్యాయులకు అటెండెన్స్ సర్టిఫికెట్ ఇవ్వాలి

నవ తెలంగాణ- మహబూబ్ నగర్
పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వర్తించిన ఉపాధ్యాయులకు అటెండన్స్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని టీఎస్ యూటీఎఫ్ నాయకులు విజ్ఞప్తి చేశారు. గురువారం కలెక్టర్‌కు టీఎస్ యూటీఎఫ్ నాయకులు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికల విధుల్లో పాల్గొన్న ఉపాధ్యాయులకు అటెండన్స్ సర్టిఫికెట్స్ ఇప్పించాలని డిమాండ్ చేశారు.. పీవో,ఏపీవో, 5 లేక 4 రోజులు పోస్టల్ బ్యాలెట్ విధులు నిర్వహించాలని తెలిపారు. పనిచేసినన్ని రోజులు అటెండన్స్ సర్టిఫికెట్స్ ఇవ్వాలని అదేవిధంగా ఎన్నికల మరుసటిరోజు కూడా రెన్యూమరేషన్ చెల్లిం చాలని అభ్యర్థించారు. ఈ కార్యక్రమంలో టీఎస్ యూటీఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్. వెంకటేష్, కె. రవికుమార్, జిల్లా ఉపాధ్యక్షులు ఆర్. నర్సిములు,జిల్లా కోశాధికారి వి. భాస్కర్, జిల్లా కార్యదర్శి హేమంత్ కుమార్, జిల్లా కమిటీ సభ్యులు ఖాదరయ్య పాల్గొన్నారు.



శ్రీధర్ రెడ్డి హత్య అత్యంత కిరాతకం..

- బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,మాజీ మంత్రులు కేటీఆర్ ,శ్రీనివాస్ గౌడ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



నవతెలంగాణ -మహబూబ్‌నగర్ ప్రాంతీయ ప్రతినిధి
బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్య అత్యంత హేయ్య మైన దుచర్య అని మాజీ మంత్రులు కేటీఆర్, శ్రీనివాస్ గౌడ్, కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి ,నాగర్‌కర్నూల్ పార్లమెంటుకు బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన బీఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అన్నారు.కొల్లాపూర్ అసెంబ్లీ నియోజకవర్గం చిన్నంబావి మండల పరిధిలోని లక్కీ పల్లి గ్రామంలో బుధవారం రాత్రి హత్య కు గురైన శ్రీధర్ రెడ్డి భౌతిక కాయ ఊరేగింపులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ నాయకులు శ్రీధర్ రెడ్డి హత్య అత్యంత హేయ్య మైన దుచర్య లని అన్నారు. శ్రీధర్ రెడ్డి హత్య అత్యంత కిరాతకంగా చంపారని తెలిపారు.

శ్రీధర్ రెడ్డి హత్య పై సీబీఐ విచారణ చేపట్టాలి : మాజీ ఎమ్మెల్యే బీరం

"మండల పరిధిలోని లక్ష్మీపల్లి గ్రామంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు శ్రీధర్ రెడ్డి హత్య జరిగిన సంఘటన స్థలాన్ని పరిశీలించిన నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శ్రీధర్ రెడ్డి హత్య ముమ్మాటికీ రాజకీయ హత్య అని అన్నారు. శ్రీధర్ రెడ్డి మండలంలో మంచి పేరుపొందిన వ్యక్తి ఏలాంటి ఇతర కారణాలు లేవనీ అన్నారు.తన రాజకీయ ఎదుగుదలను గిట్టని కొందరు వ్యక్తులు రాష్ట్ర కేబి నెట్ మంత్రి ప్రోద్బలంతోనే హత్య చేశారని ఆరోపించారు. శ్రీధర్ రెడ్డి హత్యపై సీబీఐ విచారణ చేపట్టి సంబంధిత రాష్ట్ర మంత్రి జూపల్లి కష్ణారావు నీ బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. ఎన్నికలు జరిగిన ప్రతిసారి ఇలాంటి సంఘటనలు జరుగు తూనే ఉన్నాయని వాటిని కట్టడి చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేశారు. ఇటీవల రాష్ట్ర డీజీపీని కలిసి నియోజక వర్గంలో జరిగే సంఘటనలను వివరించామన్నారు. అంత లోనే శ్రీధర్ రెడ్డిని హత్య చేశాడం చాలా బాధాకరమని అన్నారు."

నేడు బుద్ధ విగ్రహానికి భూమి పూజ

నవతెలంగాణ -హన్వాడ
మండల పరిధిలోని బుద్దారం గ్రామంలో బుద్ధ ఆరామా నిర్మాణ కమిటీ ఆధ్వర్యంలో బుద్ధ జయంతి మరియు బుద్ధ విగ్రహానికి భూమి పూజ కార్యక్రమం ఉదయం 9 గంటలకు ఉంటుందని బుద్ధ ఆరామ నిర్మాణ కమిటీ అధ్యక్షులు బాల కృష్ణయ్య బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగయ్య ఒక ప్రకటనలో తెలిపారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా థాయిలాండ్ దేశానికి చెందిన బంతేజి సులేమాన్, మేనరబుల్ హైదరాబాద్ పరందములు సొసైటీ ఆఫ్ ఇండియా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సత్తయ్య బుద్ధిష్ట సొసైటీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ఉపాధ్యక్షులు బీఎస్పీ జిల్లా కార్యదర్శి ప్రవీణ్ కుమార్ ముఖ్యవక్తులు హాజరుకానున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమానికి సంఘ పెద్దలు యువకులు నాయకులు పాల్గొని కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని వారు కోరారు.



సెక్యూరిటీ గార్డ్స్ కావలెను
బాలానగర్ IOCL పెట్రోల్ బంకులో పనిచేయుటకు సెక్యూరిటీ గార్డ్స్ కావలెను.
Contact.No:7256076825/9494949559

మృతుడి కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ



వనపర్తి రూరల్ :వనపర్తి మండలం అంజనగిరి గ్రామానికి చెందిన యువకుడు మేకల జయరాములు అనారోగ్యంతో మృతి చెందిన విషయాన్ని తెలుసుకున్న వనపర్తి ఎమ్మెల్యే తూడిమేగా రెడ్డి గురువారం బాధ్యత కుటుంబాన్ని పరామర్శించి మరణానికి సంబంధించిన విషయాన్ని అడిగి తెలుసుకున్నారు.గత కొంతకాలంగా మెదడులో నీరు వచ్చి చికిత్స నిమిత్తమై హైదరాబాద్ యశోద హాస్పిటల్ లో చికిత్స చేసుకుంటూ బుధవారం రాత్రి మృతి చెందాడని తెలిపారు.మృతుని భార్య లావణ్యతో పాటు ఇద్దరు కూతుర్లు ఉన్నారని తల్లిదండ్రులు బాలరాజ్ మంజుల తమ్ముడు ఉన్నారని తెలిపారు ఇంటికి పెద్దదిక్కుగా ఉంటూ కుటుంబ పోషణ చేసుకునే వాడు లేడని కుటుంబం స్తులు రోదనతో ఎమ్మెల్యేకు విన్నవించారు ఆయన నేను మీకు ఎప్పటికీ అండగా ఉంటానని ఏ సమస్య వచ్చినా నా సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయని ఆ కుటుంబానికి భరోసానిచ్చారు ఆయన వెంట వైద్యులు పగిడాల శ్రీనివాసరెడ్డి మండల మాజీ ఎంపీపీ శంకర్ నాయక్ , బ్రహ్మచారి మణిగిల్ల తిరుపతిరెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు ఉన్నారు

పరీక్ష కేంద్రాలను తనిఖీ



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఈనెల 24 శుక్రవారం నుండి ప్రారంభం కానున్న ఇంటర్మీడియట్ అడ్వాన్స్ సప్లమెంటరీ పరీక్షలకు సంబంధించిన పరీక్ష కేంద్రాలను శ్రీ మద్దిలేటి పరిశీలించాడు. పరీక్షా కేంద్రాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని, పరీక్ష లకు సంబంధించిన ఏర్పాట్ల గురించి సిఎస్, డి ఓఎస్ లను అడిగి తెలుసుకున్నారు మొత్తం 13 సెంటర్లు మొదటి సంవత్సరం విద్యార్థులు 3 4 9 9, ఒకేషనల్ 479 మొత్తం 3978 ద్వితీయ సంవత్సరం పరీక్ష రాస్తున్నటువంటి విద్యార్థులు 1780 ఒకేషనల్ 376 మొత్తం 20016 మొదటి సంవత్సరం రెండవ సంవత్సరం మొత్తం విద్యార్థులు 6134 మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు తెలిపారు

ప్రజల సమస్యల సాధనపై ఉద్యమించండి

- పార్టీ బలోపేతం కోసం కృషి చేయండి
- సీపీఐ(ఎం) వనపర్తి జిల్లా కార్యదర్శి ఎండి జుబ్బార్



నవ తెలంగాణ - పానగల్

ప్రతి కార్యకర్త పార్టీ బలోపేతం కోసం పనిచేసి ప్రజా సమస్యల పై పోరాటం చేయాలని వనపర్తి జిల్లా కార్యదర్శి ఏం డి జబ్బార్ అన్నారు పానగల్ మండల కేంద్రంలో సీపీఐ(ఎం) కార్యాలయంలో పాన్గల్ మండల కార్యకర్తల సమావేశం గురువారం భగత్ అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎం డి జబ్బార్ , జిల్లా కమిటీ సభ్యులు బాల్య నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని ప్రభుత్వానికి డిమాండ్ చేశారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నిరంతరం పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు పిలుపునిచ్చారు .ప్రతి కార్యకర్త ప్రజా సమస్యల సాధనకై ఉద్యమించాలని కోరారు. పార్టీ బలోపేతం కోసం పని చేయాలని పిలుపునిచ్చారు కేంద్రంలో బీజేపీ పాలనలో ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన హామీని అమలు చేయాలని వారు కోరారు. పార్టీ బలోపేతం కోసం కార్యకర్తలకు చైతన్యం చేయడానికి వివిధ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సభ్యులు వెంకటయ్య, కే వెంకటయ్య, ఆంజనేయులు, జములయ్య, పరశురాములు వివిధ శాఖ కార్యదర్శులు ఇతరులు పాల్గొన్నారు

ప్రేమ పేరుతో మోసం.. కేసు నమోదు

నవ తెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పోలీస్ స్టేషన్ పరిధిలో ప్రేమ పేరుతో మోసం చేసిన యువకుడు పై పోలీసులు కేసు నమోదు చేసినారు. ఇట్టి కేసుకు సంబంధించి స్థానిక ఎస్ఐ నరేందర్ తెలిపిన వివరాల ప్రకారం ఆత్మకూరు మండల పరిధిలోని ములమల్ల గ్రామానికి చెందిన ఒక యువతీ, ఆత్మకూరు పట్టణానికి చెందిన ఒక యువకుడు ప్రేమ పేరుతో పరిచయం చేసుకుని, దగ్గర చేసుకుని, శరీరకంగా అనుభవించి పెళ్లి చేసుకోమని కోరడంతో , పెళ్లికి అబ్బాయి నిరాకరించడంతో ఆ అమ్మాయి పోలీస్ స్టేషన్ కు చేరింది. అమ్మాయి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నరేందర్ పేర్కొన్నారు.

జూన్ 23న ప్రత్యూష డ్యాన్స్



నవతెలంగాణ - అమరచింత

ప్రత్యూష డ్యాన్స్ ఇన్స్టిట్యూట్ (అనిల్ (ఫ్రెండ్స్) ఆధ్వర్యంలో జూన్ 23న 15వ వార్షికోత్సవ వేడుకలను అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు చిన్న, భరత్, సూరిలు తెలిపారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయి డ్యాన్స్ పోటీల సందర్భంగా ఆహ్వాన పత్రికను టి పి సిసి కల్లుగీత డిపార్ట్మెంట్ రాష్ట్ర చైర్మన్ కేశం నాగరాజు గౌడ్ పత్రికను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ప్రత్యక్ష డ్యాన్స్ మాస్టర్స్ వీరేష్ గౌడ్, ప్రదీప్, వినోద్, శ్రీకాంత్, రాజు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు ఎమ్మెల్యే అభినందనలు



నవతెలంగాణ - వనపర్తి రూరల్

ఈనెల 18 19 20 తేదీలలో గోవా రాష్ట్రంలో నిర్వహించిన అంతర్జాతీయ కరాటే పోటీలలో నాలుగు దేశాలకు సంబంధించి 28 రాష్ట్రాల నుంచి 1200 మంది విద్యార్థులు ఈ కరాటే పోటీలలో పాల్గొన్నట్లు మాస్టర్ మహేష్ తెలిపారు 1200 మందిలో అండర్ 14, 21 ఇంకా పై స్థాయి విభాగాలలో విద్యార్థులు వినయ్ కుమార్ శివప్రసాద్ తరుణ్ మహేష్ అత్యుత్తమ ప్రతిమ కనబరిచి బంగారు పథకాలు సాధించారని వారిని వనపర్తి శాసనసభ్యులు తుడిమేగారెడ్డి విద్యార్థులకు గోల్డ్ మెడల్ ప్రశంసా పత్రాలతో సన్మానించి అభినందించారు ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రీడలతో ప్రపంచ స్థాయి గుర్తింపును పొందవచ్చునని దానికి ఉదాహరణ ఈ చిన్నారులు నిరూపించారని విద్యార్థిని విద్యార్థులు చదువుతోపాటు క్రీడలపై కూడా దృష్టి సారించి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో రేవల్లి మండల నాయకుడు జయపాల్ రెడ్డి విద్యార్థులు తదితరులు ఉన్నారు

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు B.VENKATESHWARAMMA W/o KANTHA REDDY, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Plot No.22 in Sy.No.288 piki site A extent of 111.11 square yards and plot No. 23 in Sy.No.288 piki site A extent of 133.33 square yards respectively.situated at Sri Sai Nandanavamam,Paipadu village of Waddepally Mandal,Jogulamba Gadwal District.

plot No.22 Boundaries:
East: Plot No.23
West: Plot No.02
North:33' feets Road
South:plot No.03 and 21

plot No.23 Boundaries:
East:33' feets Road
West: Plot No.22
North:33' feets width Road
South:plot No.21

B.SATYANARAYANA,ADVOCATE
cell no: 9440776007

ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఇబ్బందులు ఉండొద్దు

- జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్



నవతెలంగాణ - వనపర్తి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. గురువారం గోపాల్ పేట మండల కేంద్రంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ సందర్శించారు. రైతులు ధాన్యం కేంద్రానికి ధాన్యం తెచ్చిన వెంటనే వేమెంట్ చేసి సంచుల్లో నింపాలని, ఎట్టిపరిస్థితుల్లో ధాన్యం వర్షంలో తడవడానికి అవకాశం లేకుండా చూడాలన్నారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు మిల్లులకు తరలించాలని సూచించారు. కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని సైతం టార్పాలిన్ కవర్లతో కప్పాలని, కేంద్రానికి ధాన్యం వచ్చినపుడు హమాలీల కొరత లేకుండా చూసుకోవాలని సూచించారు. బరువు కొలిచే యంత్రాలు, గన్నీ బ్యాగులు, తేమ కొలిచే యంత్రాలు అందుబాటులో ఉంచుకోవాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ అక్కడే ఉన్న పలువురు రైతులతో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు రైతుల నుంచి ఎంత ధాన్యం కొనుగోలు చేశారు, తరలించిన ధాన్యం తదితర విషయాల్ని ఇంచార్జిలను అడిగి తెలుసుకున్నారు. ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని కేంద్రం ఇంచార్జిలకు సూచించారు. ధాన్యం కొనుగోలు చేసిన తర్వాత వెంటనే ఆన్లైన్ లో నమోదు చేసి రెండు రోజుల్లో రైతుల ఖాతాల్లో డబ్బులు జమ అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఎమ్మార్వో శ్రీనివాసులు, ఎంపీడీవో శంకర్ నాయక్, ఎంపీవో ఉసేనప్ప, ఏపీవో నరేందర్, ఏపీఎం చంద్రకళ, పంచాయతీ కార్యదర్శి బాలరాజు, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

కార్మిక శ్రేయస్సే పర్స సత్యనారాయణ ధ్యేయం

- ఆయన ఆశయ సాధన కోసం కృషి చేయాలి
- సిఐటియు జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు



నవతెలంగాణ-వనపర్తి

కార్మికుల శ్రేయస్సు కోసం నిరంతరం పరితపించిన వ్యక్తి, కార్మిక నేత, అమరజీవి పర్ససత్యనారాయణ అని సీఐటీయూ జిల్లా కార్యదర్శి పుట్ట ఆంజనేయులు అన్నారు. సీఐటీయూ వనపర్తి జిల్లా కార్యాలయంలో పర్స సత్యనారాయణ తొమ్మిదవ వర్ధంతి ని గురువారం ఘనంగా నిర్వహించారు.పర్స సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పుట్ట ఆంజనేయులు మాట్లాడుతూ పర్స సత్యనారాయణ జీవితాంతం కార్మిక శ్రేయస్సుకోసం పరితపించారన్నారు. బొగ్గు గని కార్మికునిగా జీవితం ప్రారంభించి బొగ్గు గని కార్మికుల హక్కుల సాధన కోసం బొగ్గు గని కార్మిక సంఘం ఏర్పాటు చేసి వారి హక్కుల సాధన కోసం ఉద్యమిస్తే ఆనాటి యాజమాన్యం ఉద్యోగం నుంచి తొలగించి ందన్నారు. ఉద్యోగం కావాలని ప్రయత్నం చేయడం కాకుండా కార్మిక వర్గం కోసం జీవితాంతం పనిచేయడానికి సిద్ధమై పూర్తి కాలం కార్యకర్తగా పనిచేశారన్నారు. సత్యనారాయణ వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధులు కార్మిక వర్గం కోసం మొదటి నుండి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కష్టపడి పనిచేసిన నాయకులు, అధ్యయనశీలి అని తెలిపారు. అనేకసార్లు పోలీసులు అరెస్ట్ చేసి జైలుకు తీసుకెళ్లారన్నారు. జైల్లో కాళ్లకు చేతులకు బేడీలు వేసి చీకటి గదిలో ఒక్కడిని బంధించారన్నారు. అయినా చింతించకుండా ఉద్యమం కోసం పనిచేశారని తెలిపారు. రెండుసార్లు జైలు గోడలు దూకి వీర తెలంగాణ సాయుధ పోరాటానికి నాయకత్వం వహించారని చెప్పారు. కార్మిక లోకం పత్రికను సర్క్యులేషన్ పెంచేందుకు అధ్యయనం చేసేందుకు సిఐటియు కార్యకర్తలకు ఎప్పటికప్పుడు గుర్తు చేస్తూ పత్రిక సర్కులేషన్ కోసం లెటర్లు ఉత్తరాలు రాసేవారన్నారు. ఖగోళ శాస్త్రం చెప్పే దాంట్లో ఆయన దిట్ట అని, రాజకీయ భూగోళం ప్రపంచ పటాన్ని చూస్తూ ప్రపంచంలో సామ్రాజ్యవాదం పై కసి వ్యతిరేకత పెరిగేందుకు చైతన్యపరిచేవారని గుర్తు చేశారు. కార్మిక వర్గ చైతన్యాన్ని ఎప్పటికప్పుడు అందించేవారన్నారు. 1970 నుండి 2002 వరకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఉమ్మడి రాష్ట్ర అధ్యక్షులుగా పనిచేశారన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి గంధం మదన్, జిల్లా కమిటీ సభ్యులు నందిమల్ల రాములు, సిఐటియు పట్టణ నాయకులు గట్టయ్య, రవి, మన్యం, బాలకృష్ణ, పార్వతమ్మ, వినీల, భాగ్యలక్ష్మి, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌ను బాగు చేసుకుందాం : ఎమ్మెల్యే



నవతెలంగాణ - వనపర్తి

చారిత్రాత్మక కట్టడమైన పాలిటెక్నిక్ కళాశాలను అన్ని విధాలుగా బాగు చేసుకుందామని వనపర్తి ఎమ్మెల్యే గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారు పేర్కొన్నారు. గురువారం ఆయన పాలిటెక్నిక్ కళాశాల ఆవరణలో మార్నింగ్ చేశారు. మార్నింగ్ వాక్ లో వనపర్తి పట్టణ వాసులను కలిసి మాట్లాడారు. పాలిటెక్నిక్ కళాశాలలో ఉన్న పురాతన బావికి జాలి ఏర్పాటు, ఉదయపు నడక కోసం వాకింగ్ ట్రాక్, రాత్రి సమయంలో కళాశాల ఆవరణలో పూర్తిగా చీకటి ఉండడంతో ఇబ్బందులు ఏర్పడుతున్నాయని పట్టణ వాసులు పేర్కొనడంతో స్పందించిన ఎమ్మెల్యే హైమాస్ట్ లైట్లు సైతం ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం పాలిటెక్నిక్ కళాశాల భవనాన్ని పరిశీలించారు. కళాశాల పటిష్టత నిర్మాణాల కోసం మంజూరైన నిధులను వెనక్కి వెళ్ళకుండా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో మాట్లాడి నిలుపుదల చేశామని ఆ నిధులతో కళాశాలను పూర్తిస్థాయిలో పటిష్టపరచుకుందామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ మార్నింగ్ వాక్ లో ఎంఎల్ఏ పట్టణ వాసులతో కలిసి ఎమ్మెల్యే కాసేపు సరదాగా క్రికెట్ మ్యాచ్, ఫుట్బాల్, షటిల్ బ్యాట్మెంటన్ ఆటలు ఆడారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్మన్ పుట్టపాకల మహేష్, వైస్ చైర్మన్ పాకనాటి కృష్ణయ్య, పట్టణ అధ్యక్షులు చీర్ల చందర్, మున్సిపల్ కౌన్సిలర్లు చీరల సత్యం సాగర్, బ్రహ్మం చారి, పట్టణ ప్రముఖ వైద్యులు పగిడాల శ్రీనివాస్ రెడ్డి, రమేష్, బొంబాయి మన్నెం కొండ, పట్టణ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఎమ్మెల్యే మెగా రెడ్డి

నవ తెలంగాణ - వనపర్తి రూరల్



పెద్దమందడి మండలం మద్దిగట్ల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ పెద్దమందడి మండలం సమన్వయకర్త తోడి శ్రీనివాస రెడ్డి తల్లిదండ్రులు వెంకటమ్మ సాయిరెడ్డి జ్ఞాపకార్థం నిర్వహిస్తున్నటువంటి క్రికెట్ క్రీడా పోటీలను గురువారం నాడు ఆయన ప్రారంభించారు ఈ సందర్భ ంగా ఆయన మాట్లాడుతూ మన జీవితంలో క్షణం క్షణం చాలా విలువైనదని విలువైన సమయాన్ని యువకులు బంగారు భవిష్యత్తు కోసం కేటాయించాలని ఉన్నతమైన చదువులు చదివి తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని తల్లిదండ్రులను దైవంగా భావించి వారికి ఎలాంటి ఇబ్బందులకు గురి చేయకుండా చూసుకోవాలని తల్లిదండ్రుల పట్ల భక్తిశ్రద్ధలు కలిగి ఉండాలని క్రీడలలో గెలుపు ఓటములు సహజమైన ని గెలిచినవారు ఓడిన వరు ఎలాంటి భావోద్వేగాలకు లోను కాకుండా క్రీడా స్ఫూర్తితో మెలగాలని యువత చెడు మార్గాలకు ఆకర్షితులవ్వకుండా ఉన్నతమైన మార్గాలను ఎంచుకొని భవిష్యత్తులో రాణించాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ రఘు ప్రసాద్ ఖిల్లా గణపురం మండల నాయకులు సాయి చరణ్ రెడ్డి పెద్దమందడి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు క్రీడాకారులు తదితరులు ఉన్నారు

నేరాలు,మూఢనమ్మకాలపై అవగాహన



నవతెలంగాణ - వనపర్తి రూరల్

వనపర్తి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ లో యూటీజింగ్ మహిళలపై చిన్నారులపై జరుగుతున్నటువంటి నేరాలు మూఢనమ్మకాలు బాల్యవివాహాలు మహిళా రక్షణ సైబర్ నేరాలు మొదలైన విషయాలపై జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి ఆదేశానుసారం వనపర్తి జిల్లా ఏ హెచ్ టి యు ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఏహెచ్‌టియు ఇంచార్జీ ఎస్సై అంజాత్ మాట్లాడుతూ షీ టీం అంటే ఏమిటి ఎలా పని చేస్తుందన్నారు. ఎలా సంప్రదించాలన్నారు. ఈవ్ టీజింగ్ హ్యూమన్ ట్రాఫిక్ కింగ్ ఉమెన్ హెల్ప్ డెస్కులు ఎమర్జెన్సీ రెస్పాన్స్ సపోర్ట్ సిస్టం బాల్యవివాహాలు బాల కార్మికులు సరిహద్దు కార్మికులు అనే విషయాలపై అవగాహన కల్పించారు. ఎవరు కూడా మీ యొక్క వ్యక్తిగత సమాచారాన్ని షేర్ చేయవద్దని సోషల్ మీడియాని ఉపయోగిస్తున్నప్పుడు తీసుకోవాల్సిన రక్షణ భద్రత గురించి తెలిపారు. చిన్న పిల్లలను వెట్టి చాకిరి నుండి బయటపడేసి వారి యొక్క అందమైన జీవితాన్ని మంచి మార్గంలో బాటలు వేయాలని ఎవరైనా బాలల చేత పనులు చేయిస్తే వారు బాలల కార్మిక చట్టం కింద శిక్షకు గురవుతారని 14 సంవత్సరాల లోపు బాల బాలికలను పనిలో పెట్టుకోకూడదని గృహాల యందు కూడా ఇంటి పని చేయడానికి వీలులేదని వారు తెలిపారు. ఎవరైనా చేస్తున్నట్లు మాకు సమాచారం తెలపాలని లేదా వన్ జీరో నైన్ ఎయిట్ కు సమాచారం అందించాలని తెలిపారు.బాల్య జీవితం ఎంతో మధురమైనదని వారిని బావి పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత తల్లిదండ్రులది సమాజానిదేనని మరియు ప్రతి పౌరునిపై ఉన్నదని వారన్నారు. ప్రస్తుత సమాజంలో పురుషులతో పాటు స్త్రీలు సమానంగా పోటీ పడుతున్నారని మంచి చదువులు చదువుకొని ఉన్నత స్థాయిలో ఉండాలని ఎలాంటి ఆపద సమయంలోనైనా డయల్ వందకు కాల్ చేసి పోలీసు వారికి సమాచారం ఇవ్వాలని తెలిపారు. మహిళ హెల్ప్ లైన్ నెంబర్ 1091 లేదా 181 చైల్డ్ హెల్ప్ లైన్ నెంబర్ 1098 లేదా 112 సైబర్ క్రైమ్ నెంబర్ 1930 నెంబర్లకు ఫోన్ చేసి కానీ లేదా వాట్సఅప్ ద్వారా గాని ఫిర్యాదులు చేయవచ్చునని తెలిపారు. ఫిర్యాదు అందుకున్న వెంటనే పోలీసులు బాధిత మహిళలకు అండగా నిలుస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్ ,కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

భూసేకరణ పనులు పూర్తి చేయాలి

వనపర్తి : జిల్లాలో ఆయా విభాగాల కింద చేపడుతున్న భూసేకరణ పనులు త్వరితగతిన పూర్తి అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అధికారులను ఆదేశిం చారు. భూసేకరణ, ముంపు గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు పై గురువారం ఉదయం ఐ.డి.ఒ.సి. కాన్ఫరెన్స్ హాల్లో కలెక్టర్ వారాంతపు సమీక్ష నిర్వహించారు. భూసేకరణ విషయాలలో అధికారులకు క్షేత్రస్థాయిలో ఎదురవుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ముంపు బాధిత గ్రామాల పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాట్లు వేగవంతం చేయాలని అధికారులను సూచించారు.భూసేకరణ, పునరావాస కేంద్రాల్లో మౌలిక వసతుల ఏర్పాటు విషయంలో లైన్ డిపార్ట్మెంట్ అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. వర్షాకాలంలో ఇబ్బందులు తలెత్తకుండా ఇరిగేషన్ కాలువలు, చెరువు కాలువల స్థితిగతులను ముందుగానే తెలుసుకొని అవసం ైన మరమ్మతులు చేసేవిధంగా లష్కర్లను పంపించాలని ఇరిగేషన్ అధికారిని ఆదేశించారు. చెరువు కింద ఉన్న భూములు కబ్జా కాకుండా పరిరక్షించాలని సూచించారు. అదనపు కలెక్టర్ రెవెన్యూ యం. నగేష్, భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ సి. హెచ్ వెంకటేశ్వర్లు, ఆర్డీఓ పద్మావతి, పంచాయతీ రాజ్ కార్యనిర్వహక ఇంజనీరు మల్లయ్య, ఇరిగేషన్ శాఖకు చేసిందిన ఇంజనీర్లు, భూసేకరణ విభాగం నుండి గోకుల్ దాస్ తదితరులు పాల్గొన్నారు.



పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు T.Siddeshwar S/o Late Doulanna, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయి ంట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Tin roof Shed bearing No.8-5-106/61/F1 total extent 131.22 sq.yards,non RCC roof plinth area 322.23 sq.fts,Situated in the limits of Ontelapeta,Gadwal Town & Mandal,Jogulamba Gadwal Dist,**bounded by:**
East: Road
West: Open place of Dharshalli
North: Road
South: Open place of K.Pedda Laxmanna

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mudavath Takru s/o Mudavath Redya, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయి ంట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

The Plot No.14 in Sy.No.58 total extent of 150 square yards Situated at Nagavaram village,Wanaparthy Mandal and District **bounded by:**
East: Plot No.20
West:30' feets Road
North:plot No.15
South:plot No.13

B.SATYANARAYANA,ADVOCATE
cell no: 9440776007

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు K.Saritha W/o K.Chittibabu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot No.6 total extent 133.33 sq.yards,in sy.no.395/AA1 Situated in the limits of Wanaparthy Town Municipality,**bounded by:**
East:plot no.7
West:20 ft Road
North:plot no.5
South:20 ft Road

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Bheemani Venkatesh S/o Bheemani Buchalu, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయి ంట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House plot total extent 133.33 sq.yards,in sy.no.274/11,Situated in the limits of Tadiparthy village,Gopalet Mandal Wanaparthy Dist.,**bounded by:**
East:20 ft Road
West:remaining open plot of Vendor
North:plot of others
South:20 ft Road

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Mudavath mohan S/o m.devudu,వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house.No.3-2 total extent 132.22 sq.yards,Situated in the limits of Peddagudem thada,Wanaparthy Mandal & Dist.,**bounded by:**
East:CC.road
West: House of Mothya
North: House of Mothya
South:CC Road

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు R.Ravi Naik S/o Sakru Naik R, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential H.No.8-82,total extent 222.22 sq.yards RCC roof plinth area 775 sq.fts., Situated in the limits of Kanchiraopally Village,Pebbair Mandal,Wanaparthy,Dist., **bounded by:**
East: House of Balu Naik S/o Lokya Naik
West:15 ft road
North:plot of Neelya Naik S/o Gopya Naik
South:12 ft CC Road

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Nandimalla Shanthamma W/o Nandimalla Paramaiah, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential House No.27-209/1,total extent 66.66 sq.yards,RCC roof plinth area 150 sq.fts.,with open place,Situated in the limits of Gandhinagar,Wanaparthy,**bounded by:**
East: Road
West: House of Achanna
North: House of Kondanna
South: House of N.Paramaiah

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760

పత్రిక ప్రకటన

సమస్త ప్రజానీకమునకు తెలియజేయడం ఏమనగా నా క్లైయింట్ M/S శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటేడ్‌వారు Buduga Jangam Anjamma W/o Buduga Jangam Ramchandri, వారికి ఇచ్చు LOAN వ్యవహారంలో తనపై గల ఆస్తిని తనఖా పెటుటకు అంగీ కరించెను కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా క్లెయిమ్‌లు గాని లేదా ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ తేదీ 24-05-2024 నుంచి 30-05-2024 వరకు మాఆఫీసు నందు గాని లేదా మాక్లైయింట్ ఆఫీసు నందు గాని తెలియజేయగలరు.

SCHEDULE OF THE PROPERTY

Part of plot no.16/part,total extent 66.66 sq.yards,in sy.no.13 Situated in the limits of Undyala Village,Chinna Chinthakunta Mandal,Mahabubnagar Dist.,**bounded by:**
East:plot no.20
West:100 ft road Atmakur to Marikal road
North:plot no.29
South:plot no.16/part

K. CHANDRA MOULI,ADVOCATE
MAhaboobnagar,cell no: 9440330760



ఘనంగా గౌతమ బుద్ధ జయంతి

నవతెలంగాణ-నాగర్‌కర్నూల్ రూరల్

జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ కూడలిలో అంబేద్కర్ ఐడియాలజీ మిషన్ (ఏఐఎం), బుద్దిస్ట్ సొసైటీ ఆధ్వర్యంలో సిద్ధార్థ గౌతమ్ బుద్ధుని 2568వ జయంతిని చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా వేడుక నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఐఎం అధ్యక్షుడు మద్దిలేటి మాట్లాడుతూ.. ప్రపంచ శాంతికి, మానవ జీవన దుఃఖ నివారణకు, హేతుబద్ధతతో కూడిన మార్గం చూపిన ప్రపంచ మొట్టమొదటి పురుషుడు, మొదటి విశ్వ గురువు భగవాన్ బుద్ధుడని మనోభావం వ్యక్తపరిచారు. వీరి బోధనలు సమ సమాజ నిర్మాణానికి ప్రశాంత ప్రపంచానికి తిరుగులేని సాధనాలన్నారు. ఈ మహనీయుడు సూచించిన మార్గాలను, సూత్రాలను ఆచరించవలసిన అవసరం నేటి సమాజానికి ఎంతో అవసరమన్నారు. నేటికే గాక ఏనాటికైనా ఈ ప్రపంచ ధార్మికుని బోధనలు ఆచరణీయం, ఆమోదయోగ్యమైనవన్నారు. కార్యక్రమంలో ప్రొఫెసర్ మల్లికార్జున్, రాములన్న, మద్దిలేటి, గోవర్ధన్, వెంకటస్వామి, సాయిబాబు, జ్ఞానేశ్వర్, క్రాంతి, వినోద్, రవి, శ్యామ్, రాములు, కృష్ణ ప్రసాద్, రామకృష్ణ గౌడ్ పాల్గొన్నారు.

ఆర్.వేణుగోపాల్ రెడ్డి సేవలు మరువలేనివి

- నేషనల్ హై స్కూల్, కరస్పాండెంట్ అబ్దుల్లా ఖాన్

నవతెలంగాణ - కందనూలు



విద్యా ప్రదాత, నేషనల్ హై స్కూల్, ప్రిన్సిపాల్, మాజీ కరస్పాండెంట్, కుమ్మర గ్రామ మాజీ సర్పంచ్, కురువృద్ధులు ఆర్.వేణుగోపాల్ రెడ్డి గురువారం ఉదయం పరమపదించారు. ఆర్.వేణుగోపాల్ రెడ్డి నేషనల్ హై స్కూల్ ప్రిన్సి పాల్‌గా, కరస్పాండెంట్‌గా మహేంద్రనాథ్ అనుచరులుగా సుమారు 50ఏండ్లు పనిచేశారు. వీరు కుమ్మెర గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు విశిష్ట సేవలు అందించారు. ప్రకృతి నియమాన్ని అనుసరిస్తూ ఆహార నియమాలు పాటిస్తూ ఆరోగ్యంగా జీవనాన్ని కొనసాగించారు. ఎటువంటి మందులను వాడకుండా 98 ఏండ్లు గడిపినారు. వీరి మృతి పట్ల పాఠశాల కరస్పాండెంట్ అబ్దుల్లా ఖాన్, పాఠశాల ఉపాధ్యాయ బృందం వారి సేవలు కొనియాడదగినవని, నేటితరం వారికి వారు మార్గదర్శకులని, ఈస్థాయిలో ఉన్నా, నిరాడంబర జీవితాన్ని గడిపిన ఆదర్శప్రాయుడని, అటువంటి మహనీయుని మృతి పట్ల సంతాపాన్ని తెలియజేస్తూ, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తపరచారు.

శాస్త్రోక్తంగా పౌర్ణమి గోపూజ



నవతెలంగాణ - కందనూలు

జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలోగల శ్రీ పబ్బతి ఆంజనేయస్వామి ఆలయ ఆవరణలో వైశాఖ శుద్ధ పౌర్ణమి పురస్కరించుకొని సామూహిక గోపూజను శాస్త్రోక్తంగా వేదమంత్రోచరణాల మధ్య నిర్వహించినట్లు ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి కార్యానికి గోవును మొదటగా పూజిస్తే సకల దేవత రూపాలను ఏక సమయంలో పూజించిన ఫలితం దక్కుతుందన్నారు. అనంతరం ఆలయ ప్రాంగణంలోని శివ పంచాయతన మహాస్వామి మూర్తులకు పంచామృత, ఫలారస, బిల్వ, పుష్ప, సుగంధ ద్రవ్యాలు, విభూతిలతో ఏక పారాయణ రుద్రాభిషేకాన్ని వేదమంత్రోచరణ మధ్య నిర్వహించారు. జూన్ 5వరకు ప్రతి రోజు ఉదయం 8గంటల నుంచి 9గంటల వరకు ప్రత్యేకంగా పంచామృత, విభూతి, బిల్వపత్ర రుద్రాభిషేక పూజలు సామూహికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు అభిషేక పూజలలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో అర్చకులు కందాడై శ్రీనివాసాచార్యులు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

ఘనంగా లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం



నవతెలంగాణ- వంగూరు

మండలంలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి కళ్యాణం ఘనంగా నిర్వహించారు. మామిడి తోరణాలతో విద్యుత్ దీపాలతో ఆలయాన్ని అంగరంగ వైభవంగా అలంకరించి మంగళ వాయిద్యాల మధ్య ఉత్సవ విగ్రహాలతో ఊరేగింపు చేసి ఘనంగా వేద మంత్రోచ్చారానతో పండితులచే కళ్యాణం నిర్వహించామని ఆలయ నిర్వాహకులు సిల్కేశ్వరం రాజన్న తెలిపారు. ఈ సందర్భంగా ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కళ్యాణానికి పాల్గొన్న 600 మంది వరకు అన్నదానం నిర్వహించారు. కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

నవతెలంగాణ - పెంట్లవెల్లి

మండల పరిధిలోని కొండూరు గ్రామానికి చెందిన ఏదుల రామ కృష్ణ అనే వ్యక్తి ఉదయం 5గంటల సమయం వ్యక్తిగత అవసరాలపై హైదరాబాద్‌కు వెళ్లడానికి కొల్లాపూర్ వరకు బైక్‌పై వెళ్తుండగా కొల్లాపూర్ దగ్గర ఉన్న సోమ శిల క్రాస్ రోడ్ దగ్గర కొల్లాపూర్ నుండి వస్తున్న బులోరా ఢీకొని ప్రమాదం చోటుచేసుకుంది. ఈ ప్రమాదంలో బైకు పై ముగ్గురు వ్యక్తులు ఉండగా ఒక వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మరో ఇద్దరు పరిస్థితి విషమంగా ఉంది. పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. మృతదేహాన్ని పోస్టుమార్టం చేసి మృతుని కుటుంబ సభ్యులకు అప్పగిం చారు. అక్కడ చేరుకున్న పోలీసు సిబ్బంది త్వరలోనే పూర్తి వివరాలు తెలుసు కొని చర్యలు తీసుకుంటా మన్నారు.

కొనసాగుతున్న ప్రభుత్వ కార్యాలయాల పనితీరుపై కేంద్ర బృందం పరిశీలన

నవతెలంగాణ - తెలకపల్లి



మండల కేంద్రంలో ప్రభుత్వ కార్యాలయాల పరిశీలన కేంద్ర సర్వీసుల ఏఎస్‌ఓల బృందం పరిశీలన కొనసాగుతున్నట్లు ప్రభుత్వ కార్యాలయాల అధికారులు తెలిపారు. 4వ రోజు గురువారం మండల కేంద్రంలోని గ్రామీణ నీటి సరఫరా, మిషన్ భగీరథ అసిస్టెంట్ ఇంజనీర్లతో వారి శాఖ పనితీరుపై వివరా లు సేకరించారు. అలాగే గ్రామాలలోని చౌకధర దుకాణాన్ని సందర్శించి డీలర్ ద్వారా నిత్యావసర సరుకుల సరఫరా గురించి వివరాలు సేకరించారు. కామన్ సర్వీస్ సెంటర్‌ను సందర్శించి, ప్రజలకు ఏవిధంగా ఈ సెంటర్ ఉపయోగపడుతుందో అనే సమాచారం సేకరించారు. కొందరు గ్రామ మహిళలు, రైతులతో మాట్లాడి వారి జీవన విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో కేంద్ర ఏఎస్‌ఓల బృందం, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ఉచిత కంటి వైద్య శిబిరం

నవతెలంగాణ - వంగూరు



మండలంలోని దిండి చింతపల్లిలో అదే గ్రామానికి చెందిన ఇందుర్తి కుటుంబం వారి ఆధ్వర్యంలో శంకర నేత్రాలయ కంటి ఆస్పత్రి చెన్నైచే ఉచిత కంటి వైద్య శిబిరాన్ని మూడు రోజులుగా కంటి ఉచిత పరీక్షలు కొనసాగిస్తున్నారు. ట్రస్ట్ చైర్మన్ బాలకిష్టారెడ్డి ఆర్ అండ్ బీ ఈఎన్‌సీ గణపతి రెడ్డి అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మనిషి జీవితంలో కండ్లు చాలా ముఖ్యమని కండ్లు లేని జీవితం శూన్యమన్నారు. ఇప్పటివరకు రోజుకు 200 మంది చొప్పున 800 మంది వరకు కంటి పరీక్షలు నిర్వహించామన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలన్నారు. ఇక్కడే వారం రోజుల పాటు ఉచిత వైద్య శిబిరం ఉంటుంది. అత్యాధునిక పద్ధతిలో ఇక్కడే కంటి ఆపరేషన్ 20 మందికి చేశామన్నారు. ఇలాంటి నేత్రాలయ ట్రస్టు చెన్నైలో ఒకటి ప్రస్తుతం మన తెలంగాణలో ఇదే మొదటిసారిగా క్యాంప్ పెట్టామన్నారు. మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు ప్రతి ఒక్కరూ ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు. వచ్చిన వారికి ఇక్కడే భోజనం వసతి కూడా కలదు. ఈ కార్యక్రమంలో నారాయణరెడ్డి, వెంకట్రెడ్డి, శేఖర్ రెడ్డి, జె కె.రావు, బత్తిని రాజేందర్ రెడ్డి, ప్రతాప్ రెడ్డి, డాక్టర్లు, సిబ్బంది ఉన్నారు.

నిరుపయోగంగా రైతు వేదికలు

- కోట్ల ప్రజాధనం వృధా ఖర్చు
- నిర్వాహణకు నిధులు ఇస్తే ఉపయోగం



నవతెలంగాణ - అచ్చంపేట

గ్రామీణ ప్రాంతాలలో వ్యవసాయ రైతులకు వ్యవసాయ అధికారులకు సమీక్ష సమావేశాలు నిర్వహించుకోవడానికి ముఖ్య ఉద్దేశంతో ప్రతి వ్యవసాయ క్లస్టర్లు రైతు వేదిక భవనాలు నిర్మాణం చేశారు. ఒక్కొక్క రైతు వేదిక భవనానికి 30 లక్షల రూపాయలు ఖర్చు చేశారు జిల్లాలో 461 గ్రామ పంచాయతీలున్నాయి. 143 రైతు వేదిక భవనాలు నిర్మాణం చేశారు. నిర్వాహనకు నిధులు కేటాయించకపోవడంతో ప్రస్తుతం నిరుపయోగంగా ఉన్నాయి. రైతులకు ఉపయోగంలోకి రాకుండానే శిథిలావస్థకు చేరుకునే పరిస్థితులు కనిపి స్తున్నాయి. కోట్ల ప్రజాధనం వృధా ఖర్చు చేశారు. వ్యవసా య రంగంలో వస్తున్న నూతన సాగు పద్ధతులు, అధిక దిగుబడి వచ్చే అంశాల పైన చర్చ సమావేశాలు నిర్వహించుకునేందుకు, శాస్త్రవేత్తల ద్వారా ఎప్పటికప్పుడు రైతులకు వ్యవసాయ అధికారులకు టెలికాన్ఫరెన్స్ ద్వారా సూచనలు సలహాలు ఇచ్చేందుకు అనుకూలంగా రైతుకు వేదిక భవనాలు నిర్మాణం చేశారు. నిర్మాణ కోసం నిధులు మంజూరు చేస్తే రైతులకు ఎంతో ఉపయోగపడే అవకాశాలున్నాయి. గత కేసీఆర్ ప్రభుత్వం కొన్నాళ్లపాటు ప్రతి రైతు వేదిక నిర్వహణ కోసం నెలకు 9వేలు మంజూరు చేసింది. తాగునీటి కోసం, స్టేషనరీ జిరాక్స్ పేపర్లు, విద్యుత్ బిల్లు, పారిశుధ్య నిర్వహణ, భవన మరమ్మతులకు ఖర్చు చేసేవారు. గత ఏడాది నుంచి రైతు వేదికలకు నిర్వహణ నిధులు రావడం లేదు. ఏడాదిగా నిధులు రాకపోవడంతో స్థానికంగా ఉండే వ్యవసాయ అధికారులు తప్పనిసరి పరిస్థితుల్లో సొంత నిధులు ఖర్చు చేయవలసిన పరిస్థితులు ఉన్నాయని కొందరు వ్యవసాయ విస్తరణ అధికారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని రైతు వేదికలకు నిర్వహణకు నిధులు విడుదల చేయాలని రైతులు కోరుతున్నారు.

ప్రభుత్వ నిధులు విడుదల చేస్తే బాగుంటుంది..

జిల్లాలో 143 రైతు వేదిక భవనాలు ఉన్నాయి. గత ఏడాది నుంచి ప్రభుత్వం నిర్వహణకు నిధులు విడుదల చేయడం లేదు. దీంతో తప్పనిసరి పరిస్థితుల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు సొంత డబ్బు ఖర్చు పెడుతున్న పరిస్థితులు ఉన్నాయి. ప్రభుత్వము నిధులు మంజూరు చేస్తే రైతులకు చాలా ఉపయోగపడతాయి.

– ఏ.చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ అధికారి

బుద్ధగీతం కావ్య వాల్ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ - కందనూలు

శాంతికాముకుడు విశ్వమానవాళి ఆదర్శనీయుడు బుద్ధుని బోధనలు శాంతికి చిహ్నాలని ఆయన చిరస్మరణీయుడని ఉమ్మడి రాష్ట్ర పట్వారీల సంఘం మాజీ అధ్యక్షుడు పెంటమరాజు ప్రసాదరావు అన్నారు. గురువారం నాగర్‌కర్నూల్ మండలం వనపట్ల గ్రామపంచాయితిలో బుద్ధ గీత కావ్య వాల్ పోస్టర్లు ఆవిష్కరించారు. బుద్ధ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన మాట్లాడుతూ బుద్ధుడు గొప్ప సంఘసంస్కర్తని సంఘం ద్వారానే ప్రేమ సమానత్వం మనిషిని మనిషిగా చూడటం అందరిని గౌరవించడంలాంటి తత్వ బోధనలు చేశారని అష్టాంగమార్గాలు ప్రపంచ వ్యాప్తంగా విశ్వమానవాళికి స్ఫూర్తి దాయకమని ఎన్నో దేశాలలో ఆచరిస్తున్నారని, ఆయన ధమ్మ బోధనలను వ్యాప్తి చెందాల్సిన అవసరముందన్నారు. ఈ గ్రామానికి చెందిన కవి వనపట్ల సుబ్బయ్య మహాసంకల్పంతో తన స్వంత కృషితో రచనలు చేస్తూ ఈ గ్రామాన్ని రెండు రాష్ట్రాలలో పేరు తెచ్చిన వ్యక్తిని కొనియాడారు. మహా సంకల్పబలంతో ముందుకు సాగుతున్నాడని మనమందరం కవిని ప్రోత్సహించాలన్నారు. ఇంకా ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కవి వనపట్ల సుబ్బయ్యను



సింగిల్ విండో చైర్మన్ బండారు శ్రీనివాస్ రెడ్డి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ బండారు శ్రీనివాస్ రెడ్డి, కొండకింది మన్మథ్ రెడ్డి, డైరెక్టర్ దొడ్ల రాజవర్ధన్ రెడ్డి, చిత్తనూరు శ్రీనివాసులు, భూషపాగ రాములు, సుదర్శన్ నెలపొడుపు సాహిత్య వేదిక గౌరవాధ్యక్షులు కందికొండ మోహన్, ప్రధాన కార్యదర్శి పి.వహీద్ ఖాన్, ఎదిరేపల్లి కాశన్న, కవి సామాజిక ఉద్యమకారులు , వెన్నెల సాహిత్య అకాడమీ అధ్యక్షులు ముచ్చర్ల దినకర్, శ్రీను పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రం తనిఖీ

నవతెలంగాణ - బల్మూరు

మండల పరిధిలోని తుమ్మనపేట వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గురువారం తహసిల్దార్ సైలేంద్ర కుమార్ తనిఖీ చేశారు. ఇటీవల నవ తెలంగాణ పత్రికలో వచ్చిన వరధాన్యం కొనుగోలులో దళారుల ముందంజ అనే అంశంపై కథనం ప్రచురించడం



జరిగింది. కొనుగోలు కేంద్రంలో కనీస వసతులు కల్పించాలని, అదేవిధంగా కేంద్రం వద్ద రైతులకు వసతులు కల్పించాలని వర్షం వచ్చే సమయంలో ధాన్యం తడవకుండా ఉండేందుకు కవర్లు అందుబాటులో ఉంచాలని సిబ్బందికి ఆదేశించినట్లు తెలిపారు. తుమ్మెదపేట కొనుగోలు కేంద్రంతో పాటు కొండనాగుల కొనుగోలు కేంద్రం ను పరిశీలించడం జరిగిందని తహసిల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ కొనుగోలు కేంద్రం కొండనాగుల సిబ్బంది, అధికారులు ఉన్నారు.

‘ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలి’



నవతెలంగాణ - వంగూరు

ఉపాధి కూలీల సమస్యలను పరిష్కరించాలని ఈనెల 27న జిల్లా కలెక్టర్ కార్యాలయం ముందు జరిగే ధర్నాను జయప్రదం చేయండి అని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండపల్లి బాలస్వామి అన్నారు. గురువారం మండలంలోని తుమ్మలపల్లిలో ఉపాధి కూలీలు పనిచేస్తున్న ప్రదేశాన్ని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బి.బాలస్వామి సందర్శించి కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కూలీలకు పని ప్రదేశంలో టెంటు మెడికల్ కిట్టు, కనీస వసతులు కల్పించకుండా కూలీలతో అధికారులు చేయించడం సమంజసం కాదని, కూలీలు చేస్తున్న పని దగ్గరికి అధికారులు కూలీల పని ప్రదేశానికి వెళ్లి పరిశీలిస్తే అక్కడ ఉన్న కనీస వసతు లు ఎలా ఉన్నాయనే విషయం కూడా స్పష్టంగా అర్థం అవుతుందన్నారు. ఇప్పటికైనా కూలీలకు ప్రభుత్వం ప్రకటించిన రోజు కూలి రూ.300 ఇవ్వాలని కోరారు. ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుగుణంగా రోజుకు రూ.600, 200 పని దినాలు కల్పించి కూలీలకు న్యాయం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మండలంలో కూలీలకు పని దగ్గర గాయాలైనా అధికారులు పట్టించుకో వడంలేదని కూలీలు మా దృష్టికి తీసుకొచ్చారన్నారు. కూలీల సమస్యలను పరిష్కరించాలన్నారు. కార్యక్రమంలో బి.సత్యం, దశరథం, రామ స్వామి, శేఖర్, వెంకటయ్య, సాయిలు, వెంకటమ్మ, లక్ష్మమ్మ, విష్ణువర్ధన్, పాల్గొన్నారు.

మీడియా రంగంలో యువత ముందుండాలి

- టీయూడబ్ల్యూజేహెచ్ రాష్ట్ర నాయకులు అబ్దుల్లా ఖాన్



నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

మీడియా రంగంలో యువత రాణించినప్పుడే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయని టీయూడబ్ల్యూజేహెచ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి, సీనియర్ జర్నలిస్ట్ అబ్దుల్లా ఖాన్ తెలిపారు. గురువారం నాగర్కర్నూల్ జిల్లా కేంద్రంలోని 19 టీవీ కార్యాలయంలో ఆ టీవీ 6వ వార్షికోత్సవ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. 19 టీవీని స్థాపించి ఆరేళ్లుగా ఒడిదుడుకులను అధిగమించి ఛానల్‌ను నడుపుతున్నందుకు టీవీ సీఈఓ శేఖర్‌ను అభినందించారు. మీడియా రంగంలో యువత రాణించినప్పుడే సమాజంలో మార్పులు సాధ్యమవుతాయన్నారు. చిన్న వయసులో శేఖర్ 19టీవీ అనే కేబుల్ ఛానల్‌ను స్థాపించి రాణిస్తూ ఉండడం గొప్ప విషయమన్నారు. ఒక కేబుల్ న్యూస్ టీవీని నిర్వహించడం అంటే శ్రమతో కూడుకున్న అంశమని, ఎప్పటికప్పుడు శాటిలైట్ ఛానల్‌కు సమానంగా వార్తలను అందిస్తూ సొంతంగా స్టూడియోను ఏర్పాటు చేసుకొని ప్రజలకు అందించడం ఆనందాన్ని ఇస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టు టీయూడబ్ల్యూజేహెచ్ 143 జాతీయ నాయకుడు జెమిని సురేష్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు 6 టీవీ శ్రీను, జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర రావు, జిల్లా కార్యదర్శి రాజేష్ గౌడ్, తెలంగాణ ఎలక్ట్రాన్ మీడియా జర్నలిస్టు సంఘం జిల్లా అధ్యక్షుడు తేజు, జిల్లా ఉపాధ్యక్షుడు కానాపురం ప్రదీప్, సీనియర్ జర్నలిస్టులు రామ్ లక్ష్మణ్, అబ్దుల్లా ఖాన్, ఎండి.సాదిక్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీధర్ రెడ్డి హత్యను ఖండించిన పాలమూరు రెడ్డి సేవా సమితి

నవతెలంగాణ - నాగర్‌కర్నూల్ రూరల్

నాగర్‌కర్నూల్ జిల్లాలోని పాలమూరు రెడ్డి సేవాసమితి కార్యాలయంలో అధ్యక్ష కార్యదర్శులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడారు. బుధవారం రాత్రి వనపర్తి జిల్లా చిన్నంబావి మండలం లక్ష్మిపల్లిలో హత్యగావింపబడిన శ్రీధర్ రెడ్డి కుటుంబానికి పాలమూరు రెడ్డి సేవా సమితి-నాగర్‌కర్నూల్ విభాగం అధ్యక్ష, ఉపాధ్యక్ష, కార్యదర్శులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. శ్రీధర్ రెడ్డి మంచివారని, వివాదరహితుడని వార్తల ద్వారా, కొందరి వ్యక్తుల ద్వారా విని తెలుసుకున్నామన్నారు. అలాంటి వ్యక్తిని అర్ధరాత్రి ఇంటి ముందు నిద్రిస్తున్న సమయంలో గొడ్డలితో నరికి చంపడం హేయమైన చర్య అన్నారు. ఆటవీక చర్యని, పిరికిపందలు చేసే పనని తీవ్రంగా ఖండించారు. ఏవైనా కుటుంబ తగాదాలు, భూతగాదాలు, గొడవలు ఉంటే వాటికి చట్టాలున్నాయి, కోర్టులు ఉన్నాయని వాటి ప్రకారం నడుచుకోవాలే గాని ఇలా హత్య చేయడం చాలా బాధాకరమని విషాద భావాన్ని వ్యక్తపరిచారు. వ్యక్తిగత, రాజకీయ పరమైన, కులాల మధ్య కక్షలు ఉన్న పరిష్కారం చేసుకొనుటకు అనేక మార్గాలు ఉన్నాయని వాటి ద్వారా పరిష్కరించుకోవాలని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాలోని ఏ నియోజకవర్గంలో గాని ఏ



మారుమూల గ్రామాలలోని రెడ్డి కుటుంబాలకు ఏ అన్యాయం జరిగిన, ఏ ఆపద వచ్చిన ఎవరు అకారణంగా మరణించిన పాలమూరు రెడ్డి సేవా సమితి తప్పక స్పందిస్తుందని, వారి కుటుంబాలకు అండదండగ నిలుస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాలమూరు రెడ్డి సేవా సమితి నాగర్‌కర్నూల్ నియోజకవర్గం అధ్యక్షులు కె.వి.లింగారెడ్డి, ఉపాధ్యక్షులు కె.బాల్‌చంద్ర రెడ్డి, ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.

హై పవర్ టెన్షన్‌పై అవగాహన సదస్సు

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గురువారం ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు డాక్టర్ విజయకుమార్ ఆధ్వర్యంలో హై పవర్ టెన్షన్ పై ర్యాలీని నిర్వహించారు. అనంతరం ఆశా వర్కర్లకు డాక్టర్ విజయకుమార్ హై పవర్ టెన్షన్ బయోటిక్‌పై అవగాహన సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 30 సంవత్సరాలకు పైపడ్డ వారందరూ ప్రతి సంవత్సరం ఒకసారి బీపీని చెక్ చేయించుకోవాలన్నారు. అధిక రక్తపోటు ఉన్న వారు ప్రతినెల బీపీని చెక్ చేయించుకోవాలన్నారు. పొగాకు మద్యపానం సేవించరాదన్నారు. కూరగాయలు, పండ్లు ఆహారంగా తీసుకోవాలన్నారు. రోజు కనీసం 30నిమిషాలు వ్యాయామం చేయాలని, మానసిక ఒత్తిడ తగ్గించు కొనేటందుకు గాను యోగా తప్పనిసరిగా చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్వైజర్ బాలాజీ, ల్యాబ్ టెక్నీషియన్ లక్ష్మీనరసింహ గౌడ్, టీబీ సూపర్వైజర్ ముక్తార్, ఆశా వర్కర్లు, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

మహిళా సంఘాలకు ఏకరూప దుస్తుల క్లాత్ అందజేత

నవతెలంగాణ - తెలకపల్లి

మండల కేంద్రంలోని విద్యా వనరుల కేంద్రంలో గురువారం మండల విద్యాధికారి చంద్రుడు నాయక్ అధ్యక్షతన ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టించేందుకు అన్ని ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు, అన్ని గ్రామాల మహిళా సంఘాల అధ్యక్షులతో సమావేశం నిర్వహించినట్లు ఎంఈఓ తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థులకు ఏకరూప దుస్తులు కుట్టేందుకు ఆయా గ్రామాల మహిళా సంఘాల సభ్యులు, ప్రతినిధులతో మాట్లాడి తీర్మానం చేసి ఏకరూప దుస్తులను విద్యా సంవత్సరం పాఠశాలలు పునఃప్రారంభమైన నాటికి అన్ని పాఠశాలల విద్యార్థులకు అందించాలన్నారు. కార్యక్రమంలో కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు బాలస్వామి, మల్లికార్జున్, మండల మహిళా సమాఖ్య ప్రతినిధులు నిరంజన్, మహిళా సంఘాల అధ్యక్షులు, మండల విద్యా వనరుల కేంద్రం సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన కల్వకుర్తి ఎమ్మెల్యే

నవతెలంగాణ - కల్వకుర్తి



కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి సీఎం రేవంత్ రెడ్డిని గురువారం ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డికి శాలువా కప్పి సత్కరించారు. అనంతరం కల్వకుర్తి నియోజకవర్గంలో నెలకొన్న రాజకీయ పరిస్థితులపై చర్చించారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలలో కల్వకుర్తి నియోజకవర్గంలో కాంగ్రెస్ అభ్యర్థికి పడిన ఓట్లు తదితర అంశాలపై చర్చించారు. అనంతరం నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను సీఎం దృష్టికి తీసుకెళ్లారు. కల్వకుర్తి నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సహకారం అందిస్తానని సీఎం హామీ ఇచ్చినట్లు తెలిపారు. ప్రధాన సమస్యలు ఆయన దృష్టికి తీసుకెళ్లినట్లు వివరించా రు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు సురభి వెంకటేశ్వరరావు ఉన్నారు.

ఘనంగా మదన వేణుగోపాల స్వామి రథోత్సవం

నవతెలంగాణ - పెంట్లవెల్లి

మండలంలోని జటప్రోలులో మదన గోపాలస్వామి రథోత్సవం అంగరంగ వైభవంగా సాగింది. మదన గోపాలస్వామి రథంపై ఊరేగదు భక్తులకు దర్శనమిచ్చాడు. విద్యుత్ దీప కాంతులతో మేళ తాళాలతో భక్తులు కృష్ణ నామా స్వరాలతో జపిస్తూ రథాన్ని ముందుకు లాగారు. ప్రత్యేక పూజలు నిర్వహిస్తూ పోలీస్ బందోబస్తుతో రంగ రంగ వైభవంగా రథోత్సవ వేడుకలు సాగాయి. ఈ రథోత్సవాన్ని కనులారా దర్శించుకోవడానికి వివిధ గ్రామాల నుంచి జనాలు తండోపతండాలుగా వచ్చారు. కార్యక్రమంలో ఆలయ ట్రస్ట్ చైర్మన్ రాజా ఎస్‌వి కెకెబి ఆదిత్య లక్ష్మారావు, కార్యనిర్వహణ అధికారి చిలుకూరి రంగారావు గ్రామ పెద్దలు, తదితరులు పాల్గొన్నారు.

వరి కొనుగోలు కేంద్రాలను తనిఖీ చేసిన తహశీల్దార్

నవతెలంగాణ - ఉప్పునుంతల



మండల పరిధిలోని మొల్గర, పెద్దాపూర్, ఉప్పునుంతల వరి కొనుగోలు కేంద్రాల్లో గురువారం కొనుగోలు విధానంపై మండల తహశీల్దార్ శ్రీకాంత్ తనిఖీ చేశారు. ఇంకా అమ్ముకునే రైతులు ఉన్నట్లయితే వెంటనే కొనుగోలు కేంద్రాలకు తీసుకురావాలని సూచించారు. మరో రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు పూర్తి చేయాలని సెంటర్ల సిబ్బందికి ఆయన ఆదేశించారు. ఇప్పటి వరకు 880 మంది రైతులు 58 వేల 516.40 క్వింటాళ్ల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు తెలిపారు. ఆయన వెంట పీఏసీఎస్ సీఈఓ కొత్త రవీందర్ రావు, సిబ్బంది, రైతులు, ఉన్నారు.

అనుమానాస్పత్రిలో మహిళ మృతి

నవతెలంగాణ - పెద్దకొత్తపల్లి

మండల పరిధిలోని దేదినేనిపల్లి గ్రామానికి చెందిన కల్మారి మంజుల(28) అనే మహిళ బుధవారం సాయంత్రం మండల పరిధిలో మారేడు దీన్నే గ్రామ శివారులో ఫారెస్ట్ అధికారులు తవ్విన గుంటలో ప్రమాదవశాత్తు అందులో పడి మహిళ మృతి చెందిందినట్లు ఎస్సై సతీష్ తెలిపారు. శవాన్ని గుర్తించి మృతురాలు తండ్రి పాదాల మాసయ్య ఫిర్యాదు మేరకు అనుమానస్పద మరణాంగా కేసు నమోదు చేసి, పంచ నామా అనంతరం శవాన్ని బంధువులకు అప్పగించి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై సతీష్ తెలిపారు.

వరి కొనుగోలు కేంద్రాల ఆకస్మిక తనఖీ

పెద్దకొత్తపల్లి : మండల పరిధలోని చంద్రకల్, ముష్టిపల్లి, నక్కలపల్లి గ్రామాలలో ఏర్పాటు చేసిన వరి కొనుగోలు కేంద్రాలను తహసిల్దార్ ఎండి. యూసుఫ్ అలీ గురువారం ఆకస్మికం తనఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరి కొనుగోలు కేంద్రాలలో కొనుగోలు చేసిన వరి ధాన్యాన్ని బస్తాలలో నింపి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని సూపర్వైజర్లకు ఆదేశించారు. కార్యక్రమంలో సింగిల్ విండో కార్యదర్శి సిరాజుద్దీన్ పాల్గొన్నారు.

పరీక్ష కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలు : డీఎస్పీ

నవతెలంగాణ - నారాయణపేట



ఈనెల 24 నుండి జూన్ 3 వరకు అడ్వాన్స్ సప్లమెంటరీ ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు నారాయణపేట జిల్లాలో నిర్వహించే 10 పరీక్ష కేంద్రల వద్ద 144 సీఆర్పీసీ సెక్షన్ అమలులో ఉంటుందని డీఎస్పీ ఎన్.లింగయ్య గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. పరీక్షలు జరుగు సమయంలో సమీపంలో ఉన్న అన్ని జిరాక్స్ సెంటర్లు మూసివేయాలని, పరీక్ష సెంటర్ల వద్ద నుండి 100 మీటర్ల వరకు ప్రజలు గుమిగూడ వద్దని, పరీక్షలకు కట్టుదిట్టమైన భద్రతా చర్యలు ఏర్పాటు చేశామన్నారు. పోలీసు అధికారులు, సిబ్బంది అందరూ అప్రమత్తంగా ఉండాలన్నారు. పోలీస్ అధికారులు పరిక్ష సమయంలో నిరంతరం పెట్రోలింగ్ నిర్వహించాలన్నారు. పోలీసు అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు. పోలీస్ స్టేషన్ నుండి ప్రశ్న పత్రాలు పరిక్ష కేంద్రానికి వెళ్ళే సమయంలో తప్పనిసరిగా ఎస్కార్ట్ వుండాలన్నారు. పరిక్ష కేంద్రాల వద్ద పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశామన్నారు. విద్యార్థులు పరీక్షా సమయానికి గంట ముందే పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని, మానసికంగా ఎటువంటి ఆందోళన చెందకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలన్నారున.

స్కూల్ విద్యార్థుల దుస్తులు సిద్ధంగా ఉంచాలి

- కుట్టు కేంద్రాల్లో పరిశీలించిన జిల్లా అధికారి



నవతెలంగాణ - ఉండవెల్లి

ప్రభుత్వ పాఠశాలలో చదివి పేద విద్యార్థులకు దుస్తులు అందజేయడానికి పాఠశాలలకు పున: ప్రారంభం కాకమునుపే సిద్ధంగా ఉంచాలని జోగులాంబ గద్వాల జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నర్సింగ రావ అన్నారు. గురువారం ఉండవెల్లి మండలాల్లోని మహిళా సంఘం సభ్యుల ద్వారా కుట్టు పంపిణీ కుట్టు కేంద్రాలను క్షేత్రస్థాయి లో అధికారులు పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులకు ఈనెల 27 నాటికి మహిళా సంఘ సభ్యులు అందజేయాలని మండలస్థాయి అధికారు ఆదేశించారు. పేద విద్యార్థుల దుస్తులు విషయంలో నిర్లక్ష్యంగా వహిస్తే సహించేది లేదని వారు హెచ్చరించారు. దుస్తుల కుట్టు విషయంలో నాణ్యత ప్రమాణాలు ఉండాలని మహిళా సంఘం సభ్యురాళ్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జపాన్, ఏపీఎం కోటీశ్వరమ్మ, ప్రవీణ్ కుమార్, సంఘం సభ్యులు పాల్గొన్నారు.

చిన్నయ్యను ఎమ్మెల్యే పరామర్శ



నవ తెలంగాణ - ఇటిక్యాల

ఎర్రవల్లి మండల పరిధిలోని కొండేరు గ్రామానికి చెందిన దళిత బీసన్న కుమారుడు ప్రభుదాసు గతవారం రోడ్డు ప్రమాదానికి గురై గాయాలతో కర్నూల్ లోని ఓ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. పుటాన్ దొడ్డి గ్రామానికి చెందిన చిన్నయ్య అనారోగ్యంతో బాధపడుతూ కర్నూల్‌లోని అమేలియా ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. ఇటిక్యాల మండలంలోని శనగపల్లి గ్రామానికి చెందిన బోయ లింగన్న రోడ్డు ప్రమాదానికి గురై ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా వారి ఇరువురిని గురువారం అలంపూర్ ఎమ్మెల్యే విజయుడు ఆస్పతి చేరుకొని పరామర్శించారు. అదేవిధంగా వారి ఆరోగ్యం స్థితిగతులపై ఆస్పత్రిలోని డాక్టర్ తో చర్చించారు. ఆయనతో పాటు పలువురు బీఆర్ఎస్ నాయకులు ఉన్నారు.

పాలిసెట్ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి

నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

ఈ నెల 24న నిర్వహిస్తున్న పాలీసెట్ పరీక్షకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ప్రభుత్వ పాలీటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ టి.రామ్మోహన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. శుక్రవారం ఉదయం 11గంటల నుంచి మధ్యాహ్నం 1.30గంటల వరకు పరీక్ష కొనసాగుతుందన్నారు. విద్యార్థులు ఉదయం 10 గంటల లోపు తమకు కేటాయించిన కేంద్రాలకు చేరుకోవాలన్నారు. 11గంటలు దాటిన తర్వాత ఒక్క నిమిషం ఆలస్యమైన అనుమతి ఉండదని స్పష్టం చేసారు. ముఖ్యంగా విద్యార్థులు హెచ్‌బి పెన్సిల్, రబ్బర్, షార్ప్‌నర్, పెన్, హాల్ టికెట్ వెంట తెచ్చుకోవాలన్నారు. ఏవైనా వివరాలు కావలసిన వారు 6301529448 ఎస్.శ్రీనివాసులుని సంప్రదించలన్నారు. గద్వాల్ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో హాల్ టికెట్ నంబర్ 4404001 నుండి 4404400 వరకు, బాలికల జూనియర్ కళాశాలలో 4403001 నుండి 4403280 వరకు, గోనుపాడు పాలిటెక్నిక్ కళాశాలలో 4401001 నుండి 4401250 వరకు, ఎంఎఎల్‌డీ ప్రభుత్వ కళాశాలలో 4402001 నుండి 4402700 వరకు నెంబర్లను కేటాయించినట్లు ఆయన తెలిపారు.

నిరుపయోగంగా ఉన్న వాటర్ ఫ్రిజ్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో ఏర్పాటు చేసిన వాటర్ ఫ్రిడ్జ్ గత 3 నెలల నుంచి వాటర్ ట్యాంక్ పనిచేయడం లేదు. ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నటువంటి రోగులకు, రోగుల బంధువులకు తాగడానికి నీళ్ల లేక చాలా ఇబ్బందులకు గురవుతున్నారు. ఆస్పత్రి బయటికి వెళ్లి తాగడానికి నీళ్లు తెచ్చుకోవాలంటే రోగులను వదిలిపెట్టి వెళ్లడానికి ఇబ్బందిగా ఉందని ప్రభుత్వ ఆస్పత్రిలో ఉన్నటువంటి వాటర్ ట్యాంక్ పనిచేసే విధంగా చర్యలు చేపట్టి తాగడానికి మంచినీరు పోసి ఆస్పత్రికి వచ్చే రోగులకు, రోగి తరుపున వచ్చేవారికి తాగడానికి నీటి సదుపాయం అందించగలరని ఆస్పత్రికి వచ్చేవారు తెలపారు.

రోడ్డు మరమ్మతులపై దృష్టి పెట్టండి



నవ తెలంగాణ - ఊట్కూర్

వర్షాకాలం వస్తుంది చాలు ధన్వాడ నుండి మండల పరిధి లోని కొత్తపల్లి గ్రామానికి రోడ్ క్రాసింగ్ దగ్గర రోడ్డుపై పైపులు వేసి వర్షపు నీళ్ల పోయే విధంగా పైపు వేశారు కానీ ఇరువైపున పైప్ దగ్గర గండి మాదిరిగా ఏర్పడడంతో రాబోయే వర్షాకాలంలో పడిన గండి దగ్గర మరింత పెద్దగా మారి రోడ్డుపై ద్విచక్ర వాహనదారులు ఆటోలు బాటసారులకు నడవలేని పరిస్థితి వర్షాకాలం వస్తుంది ఏర్పడే అవకాశం లేకపోలేదని ప్రజలు చర్చించుకుంటున్నారు. బీటీ రోడ్డు లేకపోవటంతో ఉన్న మట్టి రోడ్డుపై రాళ్ల లేచి వాహనాలు నడపలేని బాటసారి నడవలేని పరిస్థితి నెలకొంటుందని వాపోతున్నారు. వీటిపై అధికారులు దృష్టి వహించి సమస్యను పరిష్కరించాలని గ్రామస్తులు విజ్ఞప్తి చేస్తున్నారు.

బాలకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన తహసీల్దార్

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని బాల కేంద్రాన్ని గురువారం తహసిల్దార్ రాణా ప్రతాప్ సింగ్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. బాల కేంద్రంలో శిక్షణ పొందుతున్న చిన్నారులతో నేరుగా తహసిల్దార్ మాట్లాడారు. తబలా, సితార్, నృత్యం, చిత్రలేఖనంలో శిక్షణ ఇలా ఇస్తు న్నారని అడిగి తెలుసుకున్నారు. అనంతరం మాట్లాడుతూ కళలకు జీవం పోస్తున్నది బాల కేంద్రాలే అని తహసీల్దార్ రాణా ప్రతాప్ సింగ్ అన్నారు. కళల్లో ప్రత్యేకంగా శిక్షణ ఇస్తున్న బాలకేంద్రం సూపరింటెండెంట్ మైపాల్ రెడ్డి, సిబ్బందిని అభిందించారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ మహిపాల్ రెడ్డి, వసంత్, రామకృష్ణ కళ్యాణి పాల్గొన్నారు.

పకడ్బందిగా గ్రూప్-1 పరీక్ష : కలెక్టర్



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

టీఎస్ పీఎస్సీ గ్రూప్-1 సర్వీసెస్ ప్రిలిమినరీ పరీక్ష జూన్, 9న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ బీయం.సంతోష్ అన్నారు. జిల్లాలో 14 సెంటర్లలో 5,231 మంది అభ్యర్థులు పరీక్షలు రాయనున్నారు. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న టీఎస్ పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరి పరీక్షను అత్యంత పకడ్బందీగా, పారదర్శకంగా నిర్వహించనున్నట్లు కలెక్టర్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడిన తర్వాత తొలిసారిగా నిర్వహిస్తున్న టీఎస్ పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షను ఎంతో జాగ్రత్తగా, పారదర్శకంగా, ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా పగడ్బందీగా నిర్వహించాలన్నారు. జూన్ 9న ఉదయం 10.30గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు నిర్వహించనున్న టీఎస్ పీఎస్సీ గ్రూప్-1 ప్రిలిమినరీ పరీక్షకు జిల్లా నుండి 5231 మంది అభ్యర్థులు పరీక్ష రాయనున్నారని, వారికోసం 14 పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామమన్నారు. ఉదయం 9గంటల నుండి అభ్యర్థులకు పరీక్ష కేంద్రంలోకి అనుమతించడం జరుగుతుందని, 10గంటల తర్వాత పరీక్ష కేంద్రంలో ఎట్టి పరిస్థితిలో అనుమతిస్తామన్నారు. అభ్యర్థులు తమ అడ్మిట్ కార్డుతో పాటు ఆధార్, ఓటర్ ఐడి, పాన్‌కార్డ్ లాంటి గుర్తింపు కార్డు, బ్లూ/బ్లాక్ పాయింట్ పెన్ను తెచ్చుకోవాలన్నారు. పరీక్ష పకడ్బందీగా నిర్వహణ కోసం నలుగురు రూట్ ఆఫీసర్లను, నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలతో పాటు 51 మంది ఐడెంటిఫికేషన్ ఆఫీసర్లు, 14 మంది డిపార్ట్మెంట్ అధికారులను నియమించామని తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో అభ్యర్థులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లను చేపట్టడం జరుగుతుందన్నారు. మరుగుదొడ్లు, తాగునీరు, ఫాన్స్, లైట్స్, మెడికల్ సిబ్బంది అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టామన్నారు. అభ్యర్థులు పరీక్ష కేంద్రాల్లోకి సెల్‌ఫోన్, బ్లూటూత్, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులకు అనుమతి లేదని, డిపార్టెంటల్ అధికారులు పరీక్ష రోజు ఉదయం 8గంటలకే పరీక్ష కేంద్రాలకు చేరుకుంటారని, పరీక్ష పూర్తయ్యే వరకు కేంద్రం నుండి ఎవరు కూడా బయటకు వెళ్లడానికి వీలు లేదన్నారు. పరీక్షా కేంద్రాల్లో విద్యుత్ సరఫరా నిరంతరాయంగా ఉండేలా చూసుకోవాలన్నారు. పరీక్షా కేంద్రంలోకి గుర్తింపు కార్డు లేకుండా ఎవరిని కూడా అనుమతించబడదని తెలియజేశారు.

ప్రభుత్వ ఆస్పత్రిలో సమస్యలు పరిష్కరించండి

- సీపీఐ(ఎం) డిమాండ్
- రోగుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న డాక్టర్లు, సిబ్బందిపై చర్యలు తీసుకోవాలి
- పేదలకు అందని ద్రాక్షలా వైద్యం
- జిల్లా అధికారులు ప్రజాప్రతినిధులు దృష్టి సారించాలి
- పేదలకు నాణ్యమైన వైద్యం అందేలా చర్యలు చేపట్టాలి



నవతెలంగాణ - జోగులాంబ గద్వాల

జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ ఆస్పత్రిలో నిత్యం సమస్యలతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని వెంటనే సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం స్థానిక జిల్లా ఆస్పత్రిని సందర్శించి ఇన్చార్జి సూపరింటెండెంట్ నవీన్ క్రాంతితో మాట్లాడి రోగులను కలిసి సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ఆస్పత్రిలో రోగులకు అవసరమైన అన్ని రకాల సౌకర్యాలు లేవన్నారు. జిల్లా ఆస్పత్రి సూపరింటెండెంట్, కొందరు సిబ్బంది నిర్లక్ష్యం బాధ్యతరాహిత్యం వల్ల రోగులకు ప్రభుత్వ ఆస్పత్రిపై నమ్మకం పోతుందన్నారు. ఆస్పత్రిలోని స్కానింగ్ మిషన్లు ఫ్యాన్లు జనరేటర్ మెయింటెనెన్స్ సరిగా లేకపోవడం వల్ల తరచుగా రిపేర్లకు వస్తున్నాయన్నారు. దీని వల్ల రోగులు బయటకు వెళ్లి సొంత డబ్బులతో స్కానింగ్ తీసుకోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. ఒకవేళ స్కానింగ్ ఇక్కడే చేసినా రిపోర్టులు సమయానికి ఇవ్వడం లేదని రోగులు తెలిపినట్లు చెప్పారు. కావలసిన మందులు పూర్తిస్థాయిలో అందుబాటులో లేవని, తాగడానికి మంచినీళ్ళని సైతం బయట కొనుక్కోవలసిన దౌర్భాగ్య పరిస్థితి ఏర్పడిందన్నారు. సెక్యూరిటీ నుండి వైద్యుని వరకు రోగులను, పేషంట్ల వెంట వచ్చిన వారిని చీదరించు కోవడమే కనిపిస్తుందని రోగుల పట్ల వైద్యులు సిబ్బంది వ్యవహరించే తీరు సరిగా లేదని సిబ్బంది వ్యవహరించే తీరు వల్ల ప్రభుత్వ ఆస్పత్రిపై ప్రజల్లో నమ్మకం పోతుందన్నారు. సిబ్బంది నిర్లక్ష్యం అత్యంత స్పష్టంగా కనిపిస్తోందన్నారు. చిన్నపిల్లల తల్లుల వార్డులో వాష్ రూమ్ లీకేజీ కారణంగా మూసివేశారని, జనరల్ ఫిమేల్ వార్డులో ఒకే బెడ్‌పై ఇద్దరు రోగులకు చికిత్స అందిస్తున్నారని కొందరి రోగులను ఆరు బయటనే ఉంచారని బెడ్‌ల కొరత తీవ్రంగా ఉందనిన్నారు. 2022 సంవత్సరం నుండి ఇప్పటివరకు 76 లక్షల కరెంట్ బిల్లులు బకాయిలో ఉండటం ఆశ్చర్యకరమన్నారు. ప్రస్తుతం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న ఐజకు చెందిన అరుణ అనే బాలింత, ఏప్రిల్ 19న సిజేరియన్ చేయించుకున్నదని వారంరోజుల తర్వాత ఇంటికి వెళ్లారని ఇన్ఫెక్షన్ అయినట్టుగా గమనించి మళ్లీ వెంటనే ఆస్పత్రికి వచ్చారని, రెండు రోజులు ట్రీట్మెంట్ చేసి ఏమీ కాదని చెప్పి మళ్ళీ పంపించారని ఇంటికి వెళ్లిన తర్వాత నొప్పి తీవ్రం కావడంతో మళ్లీ ఆస్పత్రికి వచ్చారని ఆపరేషన్ అయిన బాలింతను ట్రీట్మెంట్ సరిగ్గా ఇవ్వకపోవడంతో ఇన్ఫెక్షన్స్ అయిందని మూడవసారి ఆస్పత్రికి వచ్చినా డాక్టర్లు సరిగ్గా పట్టించుకోవడంలేదని పేషెంట్ తరపు బంధువులు తెలిపినట్లు చెప్పారు. దీన్నిబట్టి రోగుల పట్ల డాక్టర్లు వ్యవహరిస్తున్న తీరు ఏ విధంగా ఉందో అర్థం అవుతుందన్నారు. అలాంటి డాక్టర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కమిషనర్ పరిశీలించి వెళ్ళిన తర్వాత కూడా ఆస్పత్రిలో సిబ్బంది తీరు మారకపోవడం శోచనీయమని ఆస్పత్రిపై ఇన్ని రకాల ఆరోపణలు వస్తున్న క్రమంలో సూపరిండెంట్‌గా ఉన్న డాక్టర్ కిషోర్ కుమార్ నెలరోజుల పాటు సెలవులో వెళ్ళటంలో ఉన్న అంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ఆస్పత్రికి రోజు 400మంది పేషెంట్లు వస్తుండగా సోమవారం లాంటి ప్రత్యేక రోజుల్లో 800 వరకు రోగులు వస్తున్నారని తెలిపారు. ఆస్పత్రిలో సరిపడినంత మంది డాక్టర్లు, వైద్య సిబ్బంది లేకపోవడం వల్ల ఉన్న వారిపైనే పని ఒత్తిడి పెరుగుతోందని అన్ని రకాల వైద్యాలకు సరిపడినంత డాక్టర్లు లేకపోవడం వల్ల కాంట్రాక్టు సిబ్బందితోనే వైద్యం చేయిస్తున్నారని తెలిపారు. జనరల్ మెడిసిన్‌లో ఒక్క రెగ్యులర్ వైద్యుడు లేరని, జనరల్ సర్జన్, సివిల్ అసిస్టెంట్ జనరల్ మూడు పోస్టులు, అనస్తీసియాలో ఇద్దరూ ఈఎన్‌టీ, ఆర్థోపెడిక్‌లో ఒక్కరు రెగ్యులర్ వాళ్ళు లేరని ఆప్తమాలజిస్టులో ఒకరు సైక్రియాటిస్టు రెండు పల్మనాలజిస్టు, డెంటల్, రేడియాలజీ డెర్మటాలజీలో ఒక్కరు లేరని హెడ్ నర్స్‌లో ఏడు పోస్టులు స్టాఫ్ నర్స్‌లో 43 పోస్టులు మిడ్ వైఫ్‌లో రెండు ఏఎన్ఎంలో 8 ల్యాబ్ టెక్నీషియన్ ఏడు పోస్టులు ఖాళీగా ఉన్నాయన్నారు. ఆస్పత్రిలోని 145 బెడ్స్ గానూ కేవలం 35మంది మాత్రమే శానిటేషన్ సిబ్బంది పనిచేస్తున్నారన్నారు. ఆస్పత్రిలో మెనూ ప్రకారం భోజనం పెట్టడం లేదని, వడ్డించే భోజనం క్వాలిటీ, క్వాంటిటీ రెండు తక్కువగా ఉన్నాయన్నారు. దీనివల్ల ఆస్పత్రిలోని రోగులు నిత్యాన్నదాన సత్రానికి వెళ్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సిబ్బంది నియామకంలో కూడా కోట్లాది రూపాయలు చేతులు మారినట్టు ఆరోపణలు వస్తున్నాయని ఎటువంటి నోటిఫికేషన్ లేకుండా, స్క్రీనింగ్ కమిటీ లేకుండా నియామకాలు చేశారని విమర్శించారు. జిల్లా వైద్యాధికారులు సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అక్రమ పద్ధతిలో నియామకాలు చేసిన వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. జిల్లాలో ప్రజా వైద్యంలో ఏకైక దిక్కుగా ఉన్న జిల్లా కేంద్ర ప్రభుత్వాస్పత్రిపై జిల్లా అధికారులు ప్రజా ప్రతినిధులు దృష్టి సారించి సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని, ఆస్పత్రి సూపరిండెంట్‌పై వస్తున్న ఆరోపణలపై సమగ్ర విచారణ జరిపించి తగిన చర్యలు తీసుకోవాలని ఆస్పత్రికి కావలసిన వైద్య సిబ్బందిని డాక్టర్లను కావలసిన సౌకర్యాలను మెరుగుపరిచే విధంగా తక్షణ చర్యలు చేపట్టాలని, ఆస్పత్రిలో ఉన్న రోగులతో పాటు వారి వెంట ఉన్న సహాయకులకు కూడా భోజనం అందించాల్సిన కాంట్రాక్టర్ కేవలం రోగికి మాత్రమే అది కూడా నాణ్యతలేని భోజనం అందిస్తున్న కాంట్రాక్టర్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు వివి.నరసింహ, ఉప్పేర్, నరసింహ, నాయకులు రంగన్న కళ్యాణ్, రాముడు, పరుశురాం, తదితరులు పాల్గొన్నారు.

షీ టీంపై విద్యార్థులకు అవగాహన

నవతెలంగాణ - నారాయణపేట



జిల్లా కేంద్రంలోని వైదిక పాఠశాలలో వేసవిలో ఫ్రీ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థులకు షీ టీం ఆధ్వర్యంలో పలు సామాజిక అంశాలపై గురువారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ASI శ్రీదేవి మాట్లాడుతూ విద్యార్థులకు షీ టీమ్ విధులపై, భవిష్యత్తులో ఉన్నత చదువులపై ఎలా ముందుకు వెళ్లాలని అంశాలపైన అవగాహన కల్పించారు. విద్యార్థులు సోషల్ మీడియాలో ఎక్కువసేపు కాలక్షేపం, కాలక్షేపన చేయకుండా పిల్లలు బాగా చదవాలని, సోషల్ మీడియాలో ఎక్కువసేపు ఉన్న పిల్లలు చదువుపై శ్రద్ధ చేయలేరని భవిష్యత్తులో నష్టపోయే అవకాశ అవకాశం ఉందని, అమ్మాయిలపై అఘాయిత్యాలు జరిగితే చర్యలు తప్పవని తెలిపారు. గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ఈవ్ టీజింగ్, ర్యాగింగ్ అమ్మాయిలను ఫాలో అవ్వడం గాని, అమ్మాయిలతో అసభ్యంగా మాట్లాడిన వారి పట్ల అసభ్యంగా ప్రవర్తించిన చేతుల ద్వారా గాని కంటిచూపుతో గాని సైగలు చేసిన చట్టరిత్త నేరమని ఇట్టి విషయాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు అత్యవసర సమయంలో జిల్లా షీ టీమ్ నంబరు 8712670398 కాల్ చేయాలని వారి వివరాలు గోప్యంగా ఉంచి చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. సైబర్ క్రైమ్ జరిగినట్లయితే డబ్బు రూపకంగా నష్టపోయినట్లయితే వెంటనే 1930 కాల్ చేయాలని సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు, షీ టీం సభ్యులు శ్రీదేవి, బాలరాజ్, సమిన, తదితరులు పాల్గొన్నారు.

గద్వాలలో దళితుల మీద దాడులు ఆగడం లేదు

నవతెలంగాణ - ధరూర్



కేటి దొడ్డి మండలం నందిన్నెలో దళిత సామాజిక వర్గానికి చెందిన జగన్నాథ్, రంగస్వామిల మీద జరిగిన దాడిని తీవ్రంగా ఆల్ ఇండియా అంబేద్కర్ యువ సంఘం జిల్లా అధ్యక్షుడు మాచర్ల ప్రకాష్ ఖండించారు. బోయ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులు గోకరి, తిమ్మప్ప చంద్రబండ ఈరన్నలపై కేసు నమోదు చేసి బాధితులకు న్యాయం చేయాలని కేటి దొడ్డి పోలీస్ స్టేషన్‌లో సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాస్‌కి బాధితులతో ఫిర్యాదు చేశారు. ఎస్సీ, ఎస్టి అట్రసిటి చట్టం కింద చర్యలు తీసుకోవాలని మాచర్ల ప్రకాష్ డిమాండ్ చేశారు. ఇటువంటి దాడులు జరగడం చాలా దుర్మార్గం, అమానుషమన్నారు. ఇలాంటివి పునరావృతం కాకుండా చూడాలన్నారు. బీసీ సామాజిక వర్గానికీ చెందిన బోయ సోదరులు దళితుల మీదా దాడులు చేసే ముందు అలోచించలని దాడులతో ఎలాంటి ప్రయోజనాలు లేవని, పోలీస్ స్టేషన్, కోర్టు చుట్టు తిరగడం తప్పవన్నారు. అన్నదమ్ముల వలె కలసి మెలసి ఉండాలన్నారు. దళితులకు గద్వాలలో రక్షణ లేకుండా పోయిందని ప్రభుత్వ అధికారులు ప్రజల మధ్య ఐక్యత తీసుకురావడం లేదన్నారు. కుల వివక్ష రోజు రోజుకు పెరిగిపోతుందన్నారు. కార్యక్రమంలో నాయకులు బల్గెర సునంద్, ఆల్ ఇండియా అంబేద్కర్ సంఘం గట్టు మండల కన్వీనర్ బల్గెర మోజేష్, నర్సింహులు, తదితరులు పాల్గొన్నారు.

200 దినాలు పని కల్పించాలి



నవతెలంగాణ - నారాయణపేట

జాతీయ గ్రామీణ ఉపాధి పథకంలో పనిచేస్తున్న కూలీలకు రోజు కూలి 600 రూపాయలు ఇవ్వాలని, సంవత్సరంలో 200 పనిదినాలు కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి గోపాల్, సీఐటీయూ జిల్లా కార్యదర్శి బండమీది బాల్‌రామ్ డిమాండ్ చేశారు. గురువారం నారాయణపేట మండల పరిధిలోని జాజాపూర్ పెద్ద చెరువులో ఒండ్రు మట్టి తీత పనుల్లో ఉన్న కూలీలతో వారు మాట్లాడారు. పని ప్రదేశాల లో కూలీలకు నీడ నీళ్ళు, ఓఆర్ఎస్ పాకెట్స్, అయోడిన్ వంటి కనీస సౌకర్యాలు కల్పించడం లేదన్నారు. ఆ తర్వాత కూలీల బిల్లులు గత మూడు నెలల నుండి పెండింగ్‌లో ఉన్నాయని వారు తెలిపారు. అనంతరం కూలీలతో కలిసి నారాయణపేట పేట మండల అభివృద్ధి అధికారి శ్రీనివాస్, ఏపీఓ ప్రవీణ్‌కు వినతిపత్రం అందజేశారు. జనవరి మాసంలో 40 మంది 3 వారాలు చెరువు కట్టకు ఉన్న కంప ముల్లు తొలిగించారు. వారికి నేటికి కూలి రాలేదన్నారు. కొంత మందికి బ్యాంకు ఖాతాలు రెగ్యులర్‌గా లేవన్న కారణంతో పని కల్పించడం లేదన్నారు. ఇవన్నీ సమస్యలు అధికారులు వెంటనే పరిష్కరించాలని, లేని పక్షంలో సోమవారం డీఆర్‌డీఏ కార్యాలయంలో కూలీలతో ముట్టడిస్తామన్నారు. అనంతరం వివిధ డిమాండ్లతో వినతి పత్రం సమర్పించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు శివకుమార్, కూలీలు నరసింహులు, మన్నె రాజేష్, మల్లేష్, శ్రీనివాసులు, జయమ్మ, లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలలను సందర్శించిన అదనపు కలెక్టర్

నవతెలంగాణ - అమరచింత



అమరచింత మండల పరిధిలోని ఈర్లదిన్నె, నందిమల్ల క్రాస్ రోడ్, చింతరెడ్డి పల్లెలోని పాఠశాలలను జిల్లా ఆదరనపు కలెక్టర్ సంచిత్ గంగ్వార్ గురువారం సందర్శించారు. ప్రభుత్వం ప్రాథమిక పాఠశాలలను ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు గాను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం నిర్ణయించిందని సంచిత్ గంగ్వార్ తెలిపారు. పాఠశాలలో మరమ్మత్తులను చేయుటకు నిధులను మంజూరు చేయుటకు ప్రణాళికలను రూపొందిస్తున్నట్లు తెలిపారు. అలాగే ఆయా గ్రామాలలో ఏర్పాటుచేసిన నర్సరీలను పరిశీలించారు. నర్సరీలలో మొక్కలను విరివిగా పెంచాలని కోరారు. అమరచింత మునిసిపాలిటీలోని బాలికల పాఠశాలలో జరుగుతున్న మరమ్మత్తు పనులను ఆయన పరిశీలించారు. పట్టణంలోని మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని అదనపు జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాసులు, ఎంఈఓ భాస్కర్ సింగ్, ఎంపీ ఓ నరసింహయ్య, అధికారులు, అనధికారులు పాల్గొన్నారు.

సమస్యలతో సామూహిక మరుగుదొడ్డి

నవతెలంగాణ - ఆత్మకూర్



ఆత్మకూరు పట్టణంలోని కొత్తకోట రోడ్డు నందుగల సామూహిక మరుగుదొడ్డి సమస్యల వలయంలో కొట్టుమిట్టాడుతుంది. సరైన నిర్వహణ లేక అస్తవ్యస్తంగా మారింది. ఇట్టి సామూహిక భవనానికి ఒకవైపు మగవారు మరోవైపు మహిళ ల కోసం ఏర్పాటు చేశారు. ఐటీ మరుగుదొడ్డి నందు మగవారు కనీసం లోపలికి వెళ్లేందుకు కూడా దారి లేని పరిస్థితి, దారిలో భవనం పక్కన గల ముళ్ళకంప చెట్లు పెరిగి లోపలికి అడ్డుగా ఉండడంతో కనీసం లోపలికి వెళ్లేందుకు సరైన మార్గం కూడా లేకుండా పోయింది, అదే విధంగా మహిళల్లో మరుగుదొడ్లు కనీసం నీటి సౌకర్యం లేక, శుభ్రం చేయలేక, అపరిశుభ్రంగా ఉన్నాయి. శుభ్రం చేసేవారు దిక్కు లేకుండా పోయింది. ఇలాంటి పరిస్థితుల్లో ఎలా వాడుకోవాలని పట్టణ ప్రజలు తెలియజేస్తున్నారు. కావున సంబంధిత అధికారులు చొరవ తీసుకొని శుభ్రం చేయాలని పట్టణ ప్రజలు కోరుతున్నారు.